వుదయం

పోలీస్ విధులు, నేరాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్.

వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి అక్టోబర్ 26.

పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో గీతాంజలి పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు విద్యార్థులకు పోలీసుల విధులు, బాధ్యతలు,నేరాల నియంత్రణ, చట్టాల అమలు తదితర అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, పోలీసుల విధానాలు, ప్రజల రక్షణ కోసం చేపట్టే చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు.నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం, చట్టాలను గౌరవించడం, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా మెలగడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ పి. రవీందర్ రెడ్డి, నర్సంపేట ఎస్‌హెచ్‌ఓ ఎం.శ్రీనివాస్,ఎస్ఐ ఎస్.రాజన్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ మనోధైర్యం

ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి.

ఖానాపురం, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

మండలంలోని అయోధ్యనగర్ గ్రామంలో ఇటీవలె మృతి చెందిన కుటుంబాలు సరోజన, నాగరాజు తోపాటు పలు కుటుంబ సభ్యులను భూపాలపల్లి ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్,నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచ్చ యాదగిరిరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూస లింగమూర్తి, జరుకుల అశోక్, ఎస్.కె మౌలానా, కాస ప్రవీణ్ కుమార్, కూసస్వామి, గుండ్ల యాకయ్య, హనుమంతు, మేఘ్యానాయక్, గోనెరాజు, గుడిపూడి నాగేశ్వర రావు, ముద్దంగుల సంపత్, బసనబోయిన సోమయ్య, కాట్రాపుల రమేష్, ఉడుగులరాజు యాదవ్, కర్రె మల్లయ్య, దేశబోయిన పవన్ పాల్గొన్నారు.

మృతదేహంపై పూలమాల వేసిన ఏఎంసి వైస్ చైర్మన్, సొసైటీ చైర్ పర్సన్

ఖానాపురం, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ఎల్లబోయిన ఆంజనేయులు తండ్రి ఎల్లబోయే నర్సయ్య (86) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్ యాదవ్ మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డివిజన్ అధ్యక్షుడు యడ్ల భిక్షంరెడ్డి, సర్పంచ్ దానసరి సురేష్, ఏఎంసి డైరెక్టర్ గట్టి సారంగపాణి, మండల ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ కోడి మల్లేష్, నాయకులు చలిగంటి మల్లికార్జున్, దేవినేని వేణుగోపాలరావు, లింగిడి వెంకటేశ్వర్లు, భాషపోయిన రవి, శివరాత్రి వెంకన్న, అన్నమనేని దేవేందర్ రావు, వీరమనేని సాగర్ రావు, గూగులోతు జగన్, కదిరి సారయ్య, బండి వెంకన్న, మోహన్ రెడ్డి, ఉప్పు ప్రభాకర్, బండి రవి, ఎస్.కె కమలా వుద్దీన్, మునేందర్, వరదయ్య, సమ్మయ్య, రాజేందర్, అశోకు, ఇక రమేష్, రాజు, సతీష్, రాములు, నరేష్, భిక్షపతి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో తండ్రి మృతి.

మృతదేహానికి శ్రద్ధాంజలి కట్టించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

ఖానాపురం, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ఎల్లబోయిన ఆంజనేయులు తండ్రి ఎల్లబోయిన నర్సయ్య (86) అనారోగ్యంతో మృతి చెందిగా మృతదేహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, డివిజన్ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు ,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచ్చ యాదగిరిరావు తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వలెపు శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచులు అన్న మనేని రవీందర్ రావు, భూషబోయిన రాజు, నాయకులు కాస ప్రవీణ్ కుమార్, ఆబోతు అశోక్, ఎస్.కె. మౌలానా, కూస లింగమూర్తి, తేజావత్ బాలు, నీలం సాంబయ్య, పిన్నపురెడ్డి తిరుపతిరెడ్డి ,పుల్లిగిల్ల యాదగిరి, ఎస్.కె. మస్తాన్, దేవినేని వేణుకృష్ణ, సొంటి లక్ష్మణ్, ముద్దంగుల సంపత్, గుడుపూరి నాగేశ్వరరావు, తీగల యాదగిరిరావు, ముద్దంగుల ఏకాంతం, గోవిందు రాంబాబు, బసనబోయిన సోమయ్య, ఉడుగుల రాజు యాదవ్, కాట్రాపుల రమేష్, రేపాక సురేష్,నోముల నరేష్ రాంబాబు,దేశబోయిన పవన్, జాడి శ్రీను,గూడూరు యాకన్న, నార్లకంటి సోమనాదం, బొంతల ఐలయ్య, సోమ బీమ్, బసనబోయిన యాకయ్య, జన్ను మధు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదుపై పట్టభద్రులకు అవగాహన

ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి, సొసైటీ చైర్ పర్సన్ వల్లే.

ఖానాపురం, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

:వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ లో భాగంగా పట్టభద్రులకు ఓటు నమోదుపై అవగాహన కల్పించినట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వల్లే శ్రీనివాస్ తెలిపారు.మండలంలోని దబిరిపేట గ్రామంలో ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా పట్టభద్రులు గతంలో ఓటు హక్కు కలిగి ఉన్ననూతన వారైనా తప్పనిసరిగా మరల ఓటు నమోదును మీసేవ వద్దగాని పార్టీ వారు ఏర్పాటు చేసిన ఆన్లైన్ కేంద్రం వద్ద ఎమ్మెల్సీ ఓటుకు సంబంధించిన ధ్రువపత్రాలను తీసుకువస్తే ఉచితంగా ఓటును నమోదు పార్టీ వారు చేస్తారని పట్ట భద్రులకు నాయకులకు అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దానసరి సురేష్, సొసైటీ పర్సన్ భాషబోయిన రవి యాదవ్, మండల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ కోడి మల్లేష్, క్లస్టర్ ఇంచార్జిలు గట్టి సారంగపాణి, చలిగంటి మల్లికార్జున్, నాయకులు పిండి కుమార్, వెంకటేశ్వర్లు, వరదయ్య, కదురు సారయ్య, రాజు యాదవ్, అన్నమనేని బిక్షపతి, అన్నమనేని దేవేందర్ రావు, ఇక రమేష్, దామెర రాజు, బుడిగ సతీష్, ఇక రాములు, పేరబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 26.

వాల్మీకి మహర్షి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని, ఆయన బోధనలను జీవితంలో ఆచరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో వారు పాల్గొని మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వాల్మీకి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాలి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన రచించిన రామాయణం మానవ జీవితానికి మార్గదర్శకమని, అందులోని నీతి, ధర్మం, సత్యం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. మహర్షి జీవిత చరిత్రను భావితరాలకు పరిచయం చేస్తూ, జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

విద్యకు ప్రాధాన్యతనిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహర్షి చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన బోధనలను జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్నారు. సమాజంలో సత్వం, సామాజిక ఐక్యతతో కూడిన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సమాజానికి స్ఫూర్తిదాయకం వాల్మీకి బోధనలు

మేర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట రాజం మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి జీవితం, రచనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన బోధనలను అనుసరిస్తూ సద్గుణాలు, నైతిక విలువలు, సమానత్వ భావనను పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం తరతరాలకు మార్గదర్శకమని అన్నారు. మహనీయుల జీవిత చరిత్రలు, రచనలు చదవడం ద్వారా యువతలో సత్ప్రవర్తన, నైతిక విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎల్. కిషోర్ కుమార్ (రెవెన్యూ), వై.వి. గణేష్), వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు పుష్పలత, వివిధ కుల సంఘాల నాయకులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాలిపోతున్న కరెంట్ మోటర్లు

పంట పొలాలు ఎండిపోతున్నాయి! రైతుల కష్టాలపై ఇకనైనా ప్రభుత్వం స్పందించాలి

మాజీ సర్పంచ్, కౌలు రైతు శ్రీపతి బాపు ఆవేదన

మహాదేవపూర్, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

మహాదేవపూర్ గ్రామంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో వ్యవసాయ మోటర్లు కాలిపోతున్నాయని, పంటలకు సకాలంలో నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ సర్పంచ్, కౌలు రైతు శ్రీపతి బాపు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం అయన విలేకరులతో మాట్లాడుతూ స్వయంగా వ్యవసాయం చేస్తున్నని 1.20 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వరి సాగు చేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటకు నీరు అందించలేక అర ఎకరం పొలం బీడుగా మారిపోయిందని ఆవేదన చెందారు. పంట చేతికొచ్చే సమయంలో లోవోల్టేజ్ కారణంగా వ్యవసాయ మోటారు కాలిపోవడంతో మరింత నష్టాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. గ్రామంలో విద్యుత్ సరఫరా తరచూ నిలిచిపోవడం, లోవోల్టేజ్ సమస్యతో మోటార్లు కాలిపోవడం రైతులకు ఆర్థిక భారంగా మారిందని పేర్కొన్నారు.ఒక మోటారు మరమ్మతులకు సుమారు రూ.10,000 నుంచి రూ.12,000 వరకు ఖర్చవుతోందని, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినప్పుడు రైతులే చందాలు వేసుకొని మరమ్మతులు చేయించుకోవాల్సి వస్తోందని తెలిపారు.ముఖ్యంగా మిర్చి సాగు చేస్తున్న రైతులు కూడా విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఫీడర్ల నిర్వహణలో సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం కారణంగా సాగుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని వివరించారు.గతంలో రైతులకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అందేదని, ప్రస్తుతం విద్యుత్ కోసం పొలాల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటలు ఎండిపోకుండా, మోటార్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ కాలిపోకుండా విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, గ్రామానికి నాణ్యమైన విద్యుత్‌ను సరైన వోల్టేజ్‌తో నిరంతరాయంగా అందించి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

నేల ఆరోగ్యమే రైతుకు అసలైన సంపద

యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలి

ఖేత్ బచావో అభియాన్‌లో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయనిర్మల

రాయపర్తి అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, భూసారాన్ని పరిరక్షిస్తూ సాగు ఖర్చులు తగ్గించుకొని రైతులు అధిక నికర ఆదాయం పొందాలని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయనిర్మల సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఖేత్ బచావో అభియాన్'లో భాగంగా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ యాకన్న అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ.. రైతులు తప్పనిసరిగా నేల పరీక్షలు చేయించి, వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించాలని సూచించారు.పంట మార్పిడి, మల్చింగ్,ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. నేల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు రైతులకు స్థిరమైన నికర ఆదాయం అందించడమేఖేత్ బచావో అభియాన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.యాసంగిలో తక్కువ నీటితో పండే పంటలే మేలు

మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం మాట్లాడుతూ.. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని యాసంగిలో వరి, మొక్కజొన్న వంటి అధిక నీటి వినియోగ పంటలకు బదులుగా ఆరుతడి పంటలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. భూగర్భ జలాలను సంరక్షిస్తూ నీటిని పొదుపుగా వినియోగించాలని, పశువులకు అవసరమైన పశు గ్రాసం అందుబాటుపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.పంట అవశేషాలను కాల్చకుండా ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ సారంగం మాట్లాడుతూ.. పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నడం ద్వారా నేల సారాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. రైతులు చిరుధాన్యాల సాగుతో పాటు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు.ఉద్యాన పంటలతో అధిక ఆదాయం

హార్టికల్చర్ అధికారి వేణు మాట్లాడుతూ.. కూరగాయలు, పామాయిల్ వంటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని సూచించారు.విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వానాకాలం పంటలకు అవసరమైన విద్యుత్‌ను అందిస్తామని తెలిపారు. యాసంగిలో తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలని కోరారు.నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత

గ్రామ సర్పంచ్ యాకన్న మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన పద్ధతులను రైతులు పాటించాలని,వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలని కోరారు.

భూగర్భ జలాలను కాపాడేందుకు నీటిని పొదుపుగా వినియోగించాలని, గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్‌ను కూడా వృథా చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి, ఇరిగేషన్ శాఖ ఏఈ సాయిరాం, రెవెన్యూ ఆర్ఐ చంద్రమౌళి, వ్యవసాయ విస్తరణ అధికారులు కావ్య, క్రాంతి, గ్రామ కార్యదర్శి, మహిళా సంఘాల సీఏ, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయ భూములను కాపాడాలి

ప్రజావాణిలో ఫిర్యాదు.. ఆలయ, గోశాల భూములపై సమగ్ర విచారణ జరపాలి

తొర్రూరు, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

తొర్రూరు పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయ భూముల పరిరక్షణకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గిరిజన సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్‌చార్జి జాటోత్ సురేష్ కోరారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు అందజేశారు.

గతంలోనూ దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని ఆయన పేర్కొన్నారు. ఆలయ భూములను కొందరు ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గోశాల భూములపైనా ఆందోళన

తొర్రూరులోని గోశాల భూముల పరిరక్షణపైనా స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోశాల కార్యనిర్వాహక అధ్యక్షుడు కర్ర అశోక్ రెడ్డి మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు అనధికారికంగా రిజిస్ట్రేషన్లు చేయించుకుని తామే అధ్యక్షులమని ప్రకటించుకున్నారని ఆరోపించారు. గోశాల భూముల విషయంలోనూ, నిధుల వినియోగంపై వ్యక్తమవుతున్న అనుమానాలపైనా అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరారు.

వేణుగోపాలస్వామి ఆలయ భూములతో పాటు గోశాల ఆస్తులను కాపాడేందుకు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

– ఐడిఓసిలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

– జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) :

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని, తీసుకున్న చర్యలను దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణిలో భూ సమస్యలు (9), ఇందిరమ్మ ఇళ్లు (2), పింఛన్లు (3), ఇతర అంశాలకు సంబంధించి (14) మొత్తంగా 28 దరఖాస్తులు వచ్చాయి. అనంతరం IDOCలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనాతో కలిసి కలెక్టర్ పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రామాయణ మహాకావ్యం ద్వారా వాల్మీకి మహర్షి సత్యం, ధర్మం, నైతిక విలువలను చాటారని కొనియాడారు. రామాయణంలో తెలిపిన కుటుంబ బంధాలు, బాధ్యతలు నేటి సమాజానికి మార్గదర్శకమని, యువత మహనీయుల ఆదర్శాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ రెండు కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి రవి కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్మోహన్, వివిధ శాఖల అధికారులు, వాల్మీకుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

పిల్లల భద్రతకు పోక్సో చట్టంపై అవగాహన అవసరం

తొర్రూరులో 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్' కార్యక్రమం

తొర్రూరు, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

పిల్లల భద్రత, హక్కుల పరిరక్షణ, లైంగిక వేధింపుల నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని తొర్రూరు మండల న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి దామెర ధీరజ్ కుమార్ సూచించారు. పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గౌరవనీయ తెలంగాణ హైకోర్టు, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ, జిల్లా న్యాయసేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు సోమవారం (అక్టోబర్ 26) తొర్రూరులోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో చేపట్టిన ఈ అవగాహన ప్రచారం అక్టోబర్ 26 నుంచి 31వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు లైంగిక నేరాల నుంచి పిల్లల పరిరక్షణ చట్టం-2012 (పోక్సో చట్టం) గురించి వివరించారు. పిల్లలపై లైంగిక వేధింపులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తమకు ఎదురయ్యే ఇబ్బందులను ధైర్యంగా పెద్దలకు తెలియజేయడం, చట్టం కల్పించే రక్షణ గురించి అవగాహన కల్పించారు. సురక్షిత స్పర్శపై అవగాహన పిల్లలకు సురక్షితమైన స్పర్శ (గుడ్ టచ్), అసురక్షితమైన స్పర్శ (బ్యాడ్ టచ్) మధ్య తేడాలను సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ఎవరైనా అసౌకర్యానికి గురిచేసే విధంగా ప్రవర్తించినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు చెప్పాలని సూచించారు.పిల్లలపై జరిగే లైంగిక వేధింపులతో పాటు డిజిటల్, ఆన్‌లైన్ వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ భద్రతా నియమాలను పాటించాలని తెలిపారు. అత్యవసర సమయంలో హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలిపిల్లలకు ఏదైనా వేధింపు లేదా ప్రమాదం ఎదురైనప్పుడు మౌనంగా ఉండకుండా వెంటనే సహాయం కోరాలని జడ్జి దామెర ధీరజ్ కుమార్ సూచించారు. అత్యవసర సహాయం కోసం 112కు, పిల్లలకు సంబంధించిన సహాయం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. అవసరమైనప్పుడు న్యాయసేవా అధికార సంస్థలను కూడా సంప్రదించి సహాయం పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం. బుచ్చయ్య, న్యాయవాది ఎం. అశోక్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ రత్నమాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లల హక్కుల పరిరక్షణ, వేధింపుల నివారణపై అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

ప్రజావాణిలో 153 అర్జీలు స్వీకరణ

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి.

కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 26.

ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి,నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 153 అర్జీలను స్వీకరించారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 55, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 24, డీఆర్‌డీఏకు 8, హౌసింగ్ శాఖకు 11, ఇతర శాఖలకు 55 అర్జీలు అందాయి. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా,బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

వృద్ధుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ.

ప్రజావాణిలో వృద్ధులు సమర్పించిన అర్జీలపై కలెక్టర్ ప్రత్యేకంగా స్పందించారు. వారి సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజావాణికి వచ్చిన ఓ వృద్ధుడికి కలెక్టర్ టీషర్ట్,జూట్ బ్యాగ్ అందించి ఆప్యాయతను చాటుకున్నారు.అదే సమయంలో ఆయన సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకో

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పోరాటానికి ప్రభుత్వం స్పందించాలి

14వ రోజుకు చేరిన జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల ఆందోళన

నల్గొండ జిల్లా
అక్టోబర్ 26 వుదయం ప్రతినిధి

నల్లగొండ పట్టణ కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు చేపడుతున్న దీక్ష నేటితో 14వ రోజు చేరింది తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు చేపట్టిన పోరాటం 14వ రోజుకు చేరుకుంది. ఇన్ని రోజులుగా ఆందోళన కొన సాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంపై ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే సానుకూలంగా స్పందించి, తమ డిమాండ్లను పరిష్కరించి విధుల్లోకి తీసుకోవాలని వారు కోరుతున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన బాట పట్టారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించకపోవడంతో తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు.

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలి

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా చర్చల ద్వారా పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి, వాటిని తక్షణమే నెరవేర్చేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఉద్యోగులకు న్యాయం చేసి, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని ఉద్యోగులతో చర్చలు జరిపి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని, ప్రజారోగ్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు మైక్రోబయాలజిస్ట్ ఉపేందర్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రాంబాబు, డ్ర దయానంద్ డాక్టర్ రమేష్, ఆడియాలజిస్టులు అనిల్, సంతోష్, డాక్టర్ వెంకటేశం, ల్యాబ్ టెక్నిషన్ సురేష్ ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక,డెంటల్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఫీజియోథెరపీస్ట్ సైదయ్య ANM'S తో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో ధాన్యం తీసుకురావాలి

- రైతులకు కలెక్టర్ చంద్రశేఖర్ సూచన
- జిల్లాలో 399 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- పట్టణ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ, జిల్లా
అక్టోబరు 26: వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ కేంద్రంలో ఆర్జాల బావి వద్దా ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రం నేడు ప్రారంభించడం రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. సోమవారం నల్లగొండ సమీపంలోని ఆర్జాలబావిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2026 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.

తేమ 17 శాతంలోపే ఉండాలి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి రూ.2,441 మద్దతు ధర ప్రకటించిందన్నారు. సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తోందని చెప్పారు. రైతులు ధాన్యంలో తాలు, తరుగు, చెత్త, మట్టిపెళ్లలు, దుమ్ము లేకుండా శుభ్రం చేసి, తేమ 17 శాతంలోపు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ ఖరీఫ్‌లో జిల్లావ్యాప్తంగా సన్న, దొడ్డు రకాలు కలిపి 6.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. ధాన్యం సేకరణ కోసం జిల్లాలో 399 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సన్నధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతోపాటు బోనస్ అందేలా ప్రతి కేంద్రంలో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి, ధాన్యం రకాలను పరిశీలించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

మార్కెట్లో సన్నధాన్యానికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో మిల్లర్లు రైతుల పొలాల వద్దకే వెళ్లి కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. దొడ్డు రకం ధాన్యానికి ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి డిమాండ్ తక్కువగా ఉండటంతో ధరల విషయంలో వ్యత్యాసం ఉంటోందన్నారు. రైతులు పరిస్థితులను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు.

ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యతపై ఒత్తిడి పెరిగే అవకాశమున్నందున అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని చెప్పారు. వరికి బదులుగా కూరగాయలు, ఉద్యాన పంటలు, ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో రైతులు సమిష్టి వ్యవసాయం చేపట్టాలని, డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు, సమిష్టి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ సమావేశాలకు హాజరు కావాలని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే వారికి, సమిష్టి వ్యవసాయం చేపట్టేవారికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తాం

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..గత ఖరీఫ్ మాదిరిగానే ఈసారి కూడా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్రప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏడు రకాల సన్నధాన్యాలను గుర్తించి, వాటికి క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్లగొండ ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ నాగరత్నం రాజు, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, జిల్లా సహకార అధికారి మమత, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాంపతినాయక్, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ హైమావతి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి, రైతు రామిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో నేపథ్యంలో ఈ యాసంగిలో చేయవలసిన సాగు ప్రణాళిక గురించి అవగాహనా

దమ్మపేట అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

మండలపల్లి రైతు వేదిక మల్లారం లో ప్రత్యేక సమావేశం జరిగింది. అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ అధ్యక్ష తన జరిగిన ఈ సమీక్షలో ఆత్మ చైర్మన్ సుంకపల్లి వీరభద్ర రావు, ఉద్యాన శాఖ, విద్యుత్ శాఖ, పశు సంవర్ధక శాఖ, సాగు నీటి శాఖ, వి బి జి రామ్ జి అధికారులు, అశ్వారావుపేట డివిజన్ ఏ ఈ ఓ లు, మండల వ్యవసాయ అధికారులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస రావు, వినయ్, అరుణ్ బాబు, అనూష, ఏ డి ఏ రవి కుమార్, ఆత్మ డైరెక్టర్లు పాల్గొన్నారు. శాసన సభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ ఎల్ నినో నేపథ్యంలో పంటల సాగు గురించి రైతులకు అవగాహన కల్పించాలని కోరారు.వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు దీనికోరకు గ్రామ పంచాయతీల వారీగా అవగాహన కల్పించాలని కోరారు.రైతులు మరియు ఆత్మ డైరెక్టర్లు,ప్రజా ప్రతినిధులు ఎల్ నినో ఉపద్రవం ఎదుర్కొనేందుకు సమాయత్తం కావాలని కోరారు. ఆత్మ చైర్మన్ మాట్లాడుతూ రైతు వేదికల లో కనీస అవసరాల కోరకు రైతు వేదిక వారీగా ఎస్టిమేట్ తయారు చేసి ఇస్తే, తగిన బడ్జెట్ మంజూరి శాసన సభ్యుల ద్వారా చేస్తారని తెలిపారు.

ఏ డి ఏ రవి కుమార్ మాట్లాడుతూ, రైతుల రిజిస్ట్రేషన్, పంటల నమోదు పూర్తి చేయాలనీ,ఎల్ నినో నేపద్యం లో యాసంగిలో పరి సాగు కు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని ఏ ఈ ఓ లను ఆదేశించారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

యాదాద్రి భువనగిరి జిల్లా, వుదయం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా యాదాద్రి డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, సీఐలు, ఎస్ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ (జీడీ) పుస్తకం, వివిధ రికార్డులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. స్టేషన్‌లోని వివిధ విభాగాల పనితీరును పరిశీలించడంతో పాటు, అనుమానిత వ్యక్తుల షీట్లు, రౌడీ షీట్లను తనిఖీ చేశారు. నేర నియంత్రణకు సంబంధించి పోలీసుల నిఘాను మరింత పటిష్టం చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధుల నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలు, పోలీస్ స్టేషన్ పనితీరు తదితర అంశాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ ఆవరణతో పాటు పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రతను పాటిస్తూ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ, నేరాల నియంత్రణకు సమర్థవంతంగా పనిచేయాలని, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచించారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం

అనంతగిరి అక్టోబర్ 26 వుదయం

తెలంగాణా శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో ప్రారంభం అయిన అన్నప్రసాద వితరణ 20,వ రోజు సుమారుగా 550 మంది స్వాములు అన్నప్రసాదం స్వీకరించినారు, మహా రాజపోశకుల తొ పాటు, హైదరాబాద్ వాస్తవ్యులు యం. నరసింహాస్వామి – సూర్యకుమారి దంపతులు సురేష్ – రమాదేవి దంపతులు, దివ్యాంశి, యశ్వన్ సాయి దత్త ల సహకారం తో నిర్వహించారు ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు , పందిరి వీరయ్య,అల్లెబోయిన కోటయ్య,ఐతనబోయిన వెంకటేశ్వర్లు, దండు రమేష్,పి. నరసింహారావు,గరిడేపల్లి ఉపేందర్,స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఛాయా సోమేశ్వరాలయానికి రూ.20 కోట్లు

మంత్రి కోమటిరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

నల్లగొండ, జిల్లా అక్టోబర్ 26 వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ కేంద్రంలో పానగల్‌లోని చారిత్రక ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో కమిటీ చైర్మన్ కోడదల ఎల్లయ్య ఆధ్వర్యంలో మంత్రి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు మంత్రి పేరుతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి డివిజన్ కార్పొరేటర్ ఆట్లకుంట్ల నాగరాజు, ఆలయ కమిటీ ఛైర్మన్ కోడదల ఎల్లయ్య మాట్లాడుతూ.. శతాబ్దాల చరిత్ర కలిగిన ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు కావడం సంతోషకరమన్నారు. అభివృద్ధి పనులు పూర్తయితే ఆలయానికి మరింత గుర్తింపు లభించడంతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, పర్యాటకుల రాక పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 12వ శతాబ్దంలో కుందూరు చోళుల కాలంలో నిర్మించిన ఈ ఆలయ చారిత్రక ప్రాధాన్యాన్ని, ప్రాచీన నిర్మాణాల విశిష్టతను కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు. నిధులతో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, పానగల్ ప్రాంతం చారిత్రక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

పాలాభిషేకంలో పాల్గొన్నవారు: కాంగ్రెస్ నాయకులు పల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, గుండగోని యాదయ్యగౌడ్, గురజాల నరేందర్, గుండగోని శ్రీనివాస్‌గౌడ్, బుర్రి యాదయ్య, కొమ్ము జానీ యాదవ్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కొప్పు ప్రవీణ్, కొప్పు సత్తయ్య, గండికోట సాగర్, హరిశంకర్, జంపాల శంకర్, హర్ష, తక్కెళ్ల బన్నీ, ఆలయ అర్చకులు ఉదయ్‌కుమార్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోక్సో చట్టంలోని అంశాలపై అవగాహన

యాదాద్రి భువనగిరి జిల్లా, వుదయం ప్రతినిధి

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సురక్షిత బచ్‌పన్ అభియాన్" – లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, 2012 (POCSO Act, 2012) పై దేశవ్యాప్తముగా పాఠశాల బాల బాలికలకు అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా భువనగిరి పట్టణంలోని దేవీప్య పాఠశాలలో అవగాహన సదస్సు ను భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి విద్యార్థిని, విద్యార్థులకు పోక్సో చట్టంలోని అంశాలు, శిక్షలు, నేటి సమాజంలో బాలికలు సోషల్ మీడియ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధితులకు అందిస్తున్న నష్ట పరిహారం, పిల్లలకు కల్పించబడుతున్న న్యాయ సేవలు అంశాలపై అవగాహన కల్పించారు. భరోస కేంద్రం ఎస్. ఐ. సంధ్య మాట్లాడుతూ డిజిటల్ వ్యవస్థ ఎంత ఎదుగుతుందో, ఆ వ్యవస్థ పట్ల అప్రమత్తంగా ఉండక పోతే చాలా నష్టం జరుగుతుందని, బాధితులకు అన్ని సేవలు అందించటానికి భరోస కేంద్రం కృషి చేస్తుందని తెలిపారు. న్యాయ సహాయ న్యాయవాది సి. హెచ్. సరిత న్యాయ సహాయం, అర్హతలు, బాధితులకు అందించే నష్ట పరిహారం న్యాయ సేవ సంస్థ పరిదిలు అంశాలపై వివరించారు. పాఠశాల కరెస్పాండెంట్ రంగా రావు మాట్లాడుతూ పాఠశాలలో చదువు, క్రమశిక్షణ, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, వారి అభివృద్ధికి ఇలాంటి కార్యాక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపి న్యాయ సేవ అధికార సంస్థ నిర్వహిస్తున్న ఈ అవగాహన సదస్సులు విద్యార్థులకు ఎంతో ఉపయోగమని తెలిపారు. కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు శేషగిరి రావు, రవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కరువు కోరల్లో రైతాంగం.. ప్రభుత్వమే ఆదుకోవాలి

సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

చింతకాని, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

తెలంగాణలో నెలకొన్న కరువు పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కరువుపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, రైతులకు అందించే సహాయంపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఈ సమావేశంలో మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి దేశబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో బీజేపీ చర్ల మండల కమిటీ వినతిపత్రం

గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి బిజెపి ముందడుగు

చర్ల, అక్టోబర్ 26: (వుదయం ప్రతినిధి)

మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చర్ల మండల కమిటీ నాయకులు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కొరత, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులు సమస్యలపై తక్షణమే స్పందించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఈ సందర్భంగా పార్టీ నాయకులు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రజల తరఫున ప్రజాక్షేత్రంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చర్ల మండల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన సాంస్కృతిక సేన కళాకారులు

సూర్యాపేట, అక్టోబర్ 26: వుదయం ప్రతినిధి



నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలని సాంస్కృతిక సేన కళాకారులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కళాకారులు మాట్లాడుతూ... జిల్లాలో అర్హులైన ప్రతి నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించి, సారథి కళాకారులతో పాటు కళనే నమ్ముకుని జీవనం గడుపుతున్న సాంస్కృతిక సేన జిల్లా కమిటీ సభ్యులకు ప్రభుత్వ కార్యక్రమాల్లో అవకాశం కల్పించాలని కోరారు.

వినతిపత్రం అందజేసిన వారిలో టీపీసీసీ సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, ఐఎన్టీయూసీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరశురాం, జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు కందుకూరి రవి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు సంపతి విష్ణు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గట్టు సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము ఆంజనేయులు, మహిళా ఉపాధ్యక్షులు ఎర్ర రాధిక, రాణింగు సరస్వతి, తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతరాజు సురేష్, తిరుమలగిరి మండల అధ్యక్షులు వనగండ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

తండ్రి బాటలో తనయుడు - ప్రజాసేవలోనే ఉంటా

- ఘనంగా కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన వేడుక
- విద్యానగర్ నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

సూర్యాపేట, అక్టోబర్ 26: వుదయం ప్రతినిధి

వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా తనయుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లోని ఆయన నివాసంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, అభిమానులు, బంధువులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... పెద్దిరెడ్డి రాజా వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని అందరికీ అందుబాటులో ఉంటూ, భవిష్యత్తులో ఉన్నత పదవులు పొంది ప్రజాసేవలో నిమగ్నం కావాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ... ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆత్మీయులు, అభిమానులు, నాయకులు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వెంకన్న, రాష్ట్ర ఓబీసీ విభాగం వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్, ప్రముఖ వైద్యులు కౌన్సిలర్ డా. పూర రామ్మూర్తి యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నేరెళ్ల మధు గౌడ్, షేక్ మీరా, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిపూడి వెంకటేశ్వర్లు, మనం వికాస వేదిక అధ్యక్షుడు, సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్, డ్రగ్గిస్ట్ కెమిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యామ ప్రభాకర్, అప్పం శ్రీనివాస్ రావు, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, పిల్లల రమేష్ నాయుడు, వల్దాస్ దేవేందర్, పెద్దిరెడ్డి రేయాన్ చక్రవర్తి, బుల్లెట్ ట్రైన్ కారిడార్ సాధన సమితి అఖిలపక్ష నాయకులు మందారి డేవిడ్ కుమార్, బూర వెంకటేశ్వర్లు, కొత్తపల్లి శివకుమార్, మట్టిపల్లి సైదులు, రమణాచారి, సట్టు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు

- వైఎస్సార్ విగ్రహం నుంచి మెడికల్ కళాశాల వరకు రహదారి పరిశీలన
- పట్టణ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, అక్టోబరు 26: జిల్లా వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణ కేంద్రంలో సాగర్ రోడ్డులో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకోవాలని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వైఎస్సార్ విగ్రహం నుంచి మెడికల్ కళాశాల వరకు రహదారిని అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఈ మార్గంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణకు అవసర మైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట స్టాపర్లు, జీబ్రా లైన్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి, తగిన లైటింగ్ సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. మంత్రి సూచనల మేరకు రహదారి మధ్య నుంచి ఇరువైపులా 50 అడుగుల మేర అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

ప్రమాదాలు జరగకుండా

డివైడర్ల నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రమాదాలు జరగకుండా తాత్కాలిక రక్షణ చర

ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని ధీమా

ఖమ్మం ఉదయం బ్యూరో అక్టోబర్ 26

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధీమా వ్యక్తంచేశారు.అయితే ఇందుకోసం మనమందరం మరింత కృతనిశ్చయంతో ముందుకు సాగాల్సి ఉందని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.శాసనమండలిలోని నల్లగొండ-ఖమ్మం-వరంగల్, హైదరాబాద్-మహబూబ్ నగర్-రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గాలకు వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు జరుగుతాయి.ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియ కొనసాగుతున్నది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో సోమవారం సాయంత్రం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు,ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇంఛార్జి వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,పార్టీ నాయకుడు రాకేష్ రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, పట్టభద్రుల నియోజకవర్గాలకు జరిగే ఎన్నికల్లో ప్రతి సారి ఓటర్ల నమోదు జరగాల్సి ఉంటుందన్నారు.ఓటర్ల నమోదు ఎంత ఎక్కువ మందిని చేస్తే అంత మంచిందని,విజయం సాధించడం మరింత సులువు అవుతుందని పేర్కొన్నారు."మీకు అప్పగించిన చోట ప్రతి ఇల్లిల్లు కాలినడకన తిరిగి పట్టభద్రులను గుర్తించి వారి ఓటును తప్పకుండా నమోదు చేయించాలి"అని ఎంపీ రవిచంద్ర సూచించారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువత, అధ్యాపకులు, డాక్టర్లు,రిటైర్డ్ ఉద్యోగులు, పాత్రికేయులు, న్యాయవాదులు, ఎల్ఐసి ఏజెంట్లు,పీజీ, పీహెచ్డీ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు,మాజీ సైనికోద్యోగుల వద్దకు స్వయంగా వెళ్లి వారి పేర్లను నమోదు చేయించాల్సిందిగా నాయకులకు పలు సలహాలిచ్చారు.ఎన్నికల సంఘం విడుదల చేసిన ఫారం -18ని పూరించి నవంబర్ 6వతేదీ లోగా ఓట్లను నమోదు చేయించాల్సి ఉంటుందని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ఈ విషయంలో గడువుకు ముందునుంచే మరింత చురుగ్గా వ్యవహరించాలని,ఏ మాత్రం అలసత్వం వహించకుండా,నిర్లక్ష్యం చేయకుండా ఓట్ల నమోదును ముమ్మరంగా కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు.నమోదు చేసిన ఓట్లను పార్టీ యాప్ లోకి విధిగా అప్ లోడ్ చేయాల్సిందిగా ఆయన చెప్పారు .పార్టీ కోసం క్రమశిక్షణతో, అంకితభావంతో పని చేసిన వారికే పదవులు లభిస్తాయని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

పేదల పక్షాన పోరాడిన నాయకుడు ఎర్రయ్య

35వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

నల్లగొండ, జిల్లా అక్టోబర్ 26 వుదయం ప్రతినిధి

నల్గొండ పట్టణంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడు కామ్రేడ్ రుద్రాక్ష ఎర్రయ్య అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఎర్రయ్య 35వ వర్ధంతి సందర్భంగా సోమవారం నల్లగొండ పట్టణంలోని మూడో డివిజన్ కాజీ రామారం స్టేజీ సమీపంలో ఉన్న ఆయన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి తానేదారిపల్లి సర్పంచిగా, సీపీఎం డివిజన్ నాయకుడిగా ఎర్రయ్య ప్రజా సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశారని కొనియాడారు. పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించడంతోపాటు వ్యవసాయ కార్మికుల హక్కులు, రైతులకు గిట్టుబాటు ధర సాధన కోసం పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హషం, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, గుండాల నరేశ్, కన్నెకంటి సత్యనారాయణ, సర్దార్ అలీ, మూడో డివిజన్ శాఖ కార్యదర్శి రుద్రాక్ష రామచంద్రు, ఎర్రయ్య కుమారులు రుద్రాక్ష శ్రీనివాస్, రుద్రాక్ష జ్యోతి, సీనియర్ నాయకులు రుద్రాక్ష దుర్గయ్య, యాదయ్య, మాజీ జెడ్పీటీసీ పాలకూరి యాదయ్య, బూర సత్తయ్య, దొనకొండ రవికుమార్, నకిరేకంటి సత్తయ్య పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు

- **మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **కూసుమంచి మండలం గోరీలపాడు తండా నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి**

ఖమ్మం వుదయం బ్యూరో /కూసుమంచి, అక్టోబర్- 26

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి మండలం గోరీల్ల పాడు తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామానికి డబల్ రోడ్డు, పొలాలకు వెళ్లే దారులు, స్మశాన వాటికల ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. L2, L3, L1 లలో అర్హులైన పేదవాళ్లకు ఎవరికైనా పొరపాట్లు ఉంటే సరిదిద్ది ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నవారికైనా, అర్హులైతే ఈ ప్రభుత్వంలో ఇళ్లు ఇవ్వకుండా ఉండేది లేదని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని, ఇప్పుడు రెండో విడత, ఆపై మూడు, నాలుగు విడతల్లో అర్హులందరికీ ఇస్తామని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు భరోసా, సన్న వడ్లు పండించిన రైతన్నలకు మద్దతు ధరతో పాటు బోనస్, ఆడ బిడ్డలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, తెల్ల రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, డీపీవో వినోద్ కుమార్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కూసుమంచి ఎంపీడీవో జస్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, స్థానిక సర్పంచ్ బానోత్ సరస్వతి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే

- **ప్రజా ఫిర్యాదులను పరిశీలన**
- **జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్**
- **బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

జగిత్యాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా తేది 26 10 2026 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

మెయిన్ రోడ్ విస్తరణ పనులు ప్రారంభం

పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మరియు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా జండా చౌరస్తా నుండి పెద్ద మస్జిద్ వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గారి ఆధ్వర్యంలో రోడ్ విస్తరణ పనులను ఈరోజు ప్రారంభించుకోవడం జరిగిందని అందులో భాగంగా జండా చౌరస్తా వద్ద డ్రైనేజ్ పనులు మొదలు పెడుతున్నందున జెండా చౌరస్తా నుండి పెద్ద మసీద్ వరకు రాకపోకలకు అంతరాయం (రోడ్డు మూసివేయడం జరుగుతుంది) అని ఉన్నందున పట్టణ ప్రజలు సహకరించగలరని అన్నారు ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మంథని నర్సింగ్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్,ఏఈ రాజ్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ సురేందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**
- **ఏడాది వరి ధాన్యానికి క్వింటాల్ కు రూ. 3 వేలకు పైగా మద్దతు ధర**
- **మార్కెట్ లో 5 రూపాయల భోజనం పరిశీలన**

సూర్యాపేట, అక్టోబర్ 26:, వుదయం ప్రతినిధి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, దేశానికి వెన్నెముక అయిన రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా 78 రకాల వరి ధాన్యం వచ్చినా మద్దతు ధర కల్పిస్తున్నామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో ఐదు రూపాయల భోజన ఏర్పాట్లు, రైతులకు కల్పిస్తున్న మద్దతు ధర గురించి సోమవారం ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మార్కెట్ కు వచ్చిన రైతాంగానికి ఐదు రూపాయలకే భోజనం పెట్టే అవకాశం కల్పించిన దివంగత మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల సహకారంతో రోజుకు సుమారు 800 మంది రైతులకు ఐదు రూపాయలకే భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. భోజనం రుచికరంగా, సంతృప్తికరంగా ఉందని రైతులు చెబుతున్నారని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ సహకారంతో రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మార్కెట్ సెక్రటరీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, సెక్రటరీ పసియోద్దీన్, సిబ్బంది ఖాసీం, ఐఎన్టీయూసీ సెక్రటరీ గౌస్, రాపర్తి నాగరాజు, నర్సింగ్ కిరణ్, రావుల రమేష్, బూర సత్యనారాయణ, అనంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, అక్టోబర్ 26: వుదయం ప్రతినిధి

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్ లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, కొత్తగా వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు.

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలు, రెవెన్యూకు సంబంధించి 53 దరఖాస్తులు, డీపీఓ 5, డీడబ్ల్యూఓ 5, డీఈఓ 5, పీడీ హౌజింగ్ 5, మిగిలిన 28 దరఖాస్తులు వివిధ శాఖలకు చెందినవి, మొత్తం 101 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్ఓ ప్రేమ్ రాజ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, సీపీఓ కిషన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఉపేందర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

వైభవంగా వాల్మీకి ప్రకటోత్సవం

బొట్టుగూడ వాల్మీకి నగర్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

నల్లగొండ, జిల్లా అక్టోబర్ 26 వుదయం ప్రతినిధి

నల్లగొండ పట్టణంలోని బొట్టుగూడ వాల్మీకి నగర్‌లో ఉన్న వాల్మీకి దేవాలయంలో సోమవారం ఆదికవి మహర్షి వాల్మీకి ప్రకటోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి, ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. రామాయణం వంటి మహాకావ్యాన్ని ప్రపంచానికి అందించిన మహర్షి వాల్మీకి ఆశయాలు, ఆయన బోధించిన ధర్మమార్గం నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సోదర భావంతో, ఐకమత్యంతో మెలగాలని సూచించారు. బస్తీ ప్రజలంతా కలిసిమెలిసి ఉండటమే మహర్షి వాల్మీకి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడమని పేర్కొన్నారు.

భక్తులకు అన్నదానం

ప్రకటోత్సవాన్ని పురస్కరించుకుని బి. ఓంపాల్ సౌజన్యంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. వేడుకల్లో బస్తీకి చెందిన యువకులు, మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహర్షి వాల్మీకికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: పి. రాంపాల్, బి. ఓంపాల్, సీహెచ్. అల్బేలా, సీహెచ్. పాండు, పి. మురారి, పి. రవి తదితరులు పాల్గొన్నారు.

ఓటమి అక్కసుతోనే మాపై అసత్య ప్రచారాలు

- **వెంకటేష్‌పై పరువునష్టం దావా వేస్తాం**
- **కలైపల్లి అశోక్, శ్రావణ్, నవీన్**

పెద్దపల్లి,అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి మండలం రాఘవపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేష్ తమపై చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తూ రాఘవపూర్ గ్రామస్తులు కలైపల్లి అశోక్, మోదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్‌లు పెద్దపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,స్థానిక ఎన్నికల్లో ఓడిపోయిన అక్కసుతోనే తమపై బురదజల్లుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని,తమకు ఇల్లు కట్టించానని,బైక్ కొనిచ్చానని అబద్ధాలు చెప్తున్న వెంకటేష్ తన ఇంటి నిర్మాణంలో ఒక్క పీఎస్ఆర్ ఇటుక ఉన్నట్లు నిరూపించినా ఇంటిని తామే స్వయంగా కూల్చేస్తామని సవాల్ విసిరారు.కిరాణా దుకాణం కోసం భార్య పుస్తెలతాడు తాకట్టు పెట్టి,లోన్ తీసుకుని సొంత కష్టంతో బతుకుతుంటే,డబ్బులు ఇచ్చానంటూ తప్పుడు మాటలు మాట్లాడటం సిగ్గుచేటని,చెరువు శిఖం భూముల కబ్జా,ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై నిలదీస్తున్నందుకే తమపై కక్షగట్టి అక్రమ కేసులు,గంజాయి పేరిట అసత్య ఆరోపణలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉంటే పోచమ్మ గుడి వద్ద ప్రమాణానికి రావాలని, లేనిపక్షంలో నిరాధార ఆరోపణలు చేసినందుకు గాను న్యాయపరంగా పరువునష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

ప్రజావాణికి అధికారుల డుమ్మా!

- **ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు.. ప్రజలకు తప్పని తిప్పలు**
- **గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

ముత్తారం అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి):

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో అధికారుల గైర్హాజరు అడ్డంకిగా మారుతోంది.ప్రతి సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి 11 శాఖల అధికారులే హాజరుకాగా,మిగతా శాఖల అధికారులు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్,వెటర్నరీ,వ్యవసాయ,విద్య, మిషన్ భగీరథ,మహిళా శిశు సంక్షేమ,సెర్ప్,ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు హాజరైనట్లు సమాచారం.మిగతా శాఖల అధికారులు అందుబాటులో లేకపోవడంతో తమ సమస్యలను ఎవరికి విన్నవించుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించాల్సిన అధికారులే గైర్హాజరైతే ప్రజావాణి నిర్వహణ లక్ష్యం ఎలా నెరవేరుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గైర్హాజరైన శాఖల అధికారుల వివరాలను ఉన్నతాధికారులు పరిశీలించి,వారి గైర్హాజరుకు కారణాలను తెలుసుకోవాలని కోరుతున్నారు.నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులు ప్రజావాణికి హాజరయ్యేలా పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజావాణిని ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిలబెడతారా? అన్నది వేచి చూడాలి.

హత్య, అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు

యాదాద్రి భువనగిరి జిల్లా.

వుదయం ప్రతినిధి

వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో నమోదైన హత్య, అత్యాచారం కేసులో తేదీ 26.10.2026న నిందితుడు చిన్నపాక రవితేజ, తండ్రి రామచంద్రం, R/o గోల్నేపల్లి గ్రామం, వలిగొండ మండలం కు జీవిత ఖైదుతో పాటు జరిమానా విధిస్తూ Hon'ble SC/ST Court, Nalgonda తీర్పు వెల్లడించింది. న్యాయస్థానం నిందితుడికి IPC సెక్షన్ 302 కింద జీవిత ఖైదు మరియు రూ.5,000 జరిమానా, సెక్షన్ 376-G కింద 7 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా, సెక్షన్లు 201 మరియు 379 IPC కింద ఒక్కొక్క సెక్షన్‌కు 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1,000 చొప్పున జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి రిటైర్డ్ ACP భుజంగరావు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నర్సింహా, కోర్టు డ్యూటీ అధికారి PC-4118 ఏ. రాము, సమన్ల అమలులో సహకరించిన PC 9667 T. మహేశ్ లు ప్రాసిక్యూషన్ తరపున హాజరయ్యారు.కేసు పురోగతిలో సహకరించి నేరస్థునికి శిక్ష పడేలా చేసిన అందరిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్.

ముత్తారం తహసీల్దార్‌గా అంజయ్య బాధ్యతల స్వీకరణ

ముత్తారం,అక్టోబర్ 26 (ఉదయం ప్రతినిధి):

ముత్తారం మండల నూతన తహసీల్దార్‌గా అంజయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ విధులు నిర్వహించిన మధుసూదన్‌రెడ్డి మంథని ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రైతులకు,ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు.సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రైతులు,ప్రజలు, ఉద్యోగులు,ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

అంబేద్కర్ యూత్ ఖమ్మంపల్లి నూతన కమిటీ ఏర్పాటు

అధ్యక్షుడిగా మంథని రఘు ఎన్నిక

ముత్తారం అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి):

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లిలో అంబేద్కర్ యూత్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు.కమిటీ అధ్యక్షుడిగా మంథని రఘు, ఉపాధ్యక్షుడిగా మంథని రమేష్ (పులేందర్), ప్రధాన కార్యదర్శిగా మర్రి భానేష్, కార్యదర్శిగా తాండ్ర సన్నీ, కోశాధికారిగా తాండ్ర శ్రీకాంత్‌ను ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షుడిగా మంథని సతీష్ (నాని)ని నియమించారు.కార్యవర్గ సభ్యులుగా మంథని కుమార్, దాసారపు ప్రశాంత్,కందికొండ సంతోష్,ఓనాపాకల సాయికృష్ణ,తాండ్ర సునీల్ (బన్ని)లను ఎంపిక చేశారు.సోషల్ మీడియా కన్వీనర్‌గా దాసారపు శశికాంత్‌ను నియమించగా,సలహాదారులుగా ఏట సంపత్,తాండ్ర మధుకర్, బూడిద శేఖర్, మంథని కుమార్ (చిన్న),మంథని సంతోష్ (సిద్ధూ)లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మంథని రఘు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలు,సమానత్వం,సామాజిక న్యాయం,విద్య ప్రాధాన్యాన్ని యువతలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు.కమిటీ సభ్యుల సహకారంతో అంబేద్కర్ ఆశయాలను తీసుకెళ్తామని అన్నారు.

ప్రాణాలు కాపాడిన ఈశ్వర్‌కు ఘన సన్మానం

మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన సాహసం

ముత్తారం అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి):

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ సమీపంలోని మానేరు వాగులో ఇటీవల జరిగిన ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పంచాయతీ కార్యదర్శి జైపాల్ భార్యను కాపాడిన ఓగులవేన ఈశ్వర్‌ను సోమవారం గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కిషన్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ ఘటనలో జైపాల్ మృతి చెందగా,ఆయన భార్యను కాపాడేందుకు ఈశ్వర్ చేసిన సాహసం అభినందనీయమని సర్పంచ్ కొనియాడారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం గొప్ప మానవత్వమని, ఈశ్వర్ చూపిన ధైర్యసాహసాలు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అన్నారు. ఈశ్వర్‌ను సత్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో ఎన్నికల కమిషన్..

- **ఓట్ల తొలగింపు అనేది అనైతిక చర్య**
- **ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎన్ని నీళ్లు ఇచ్చారో కేటీఆర్ చెప్పాలి**
- **బిఆర్ఎస్ కట్టిన బ్యారేజీలన్ని లీకేజీలే**
- **రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**

పెద్దపల్లి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి పద్ద గల RR గార్డెన్స్ లో ఎఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా చేపట్టిన "ఓట్ బచావో – దేశ్ బచావో " ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమ ఎఐసిసి పరిశీల

పెండింగ్‌లో ఉన్న నోటీసుల విచారణను త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

జగిత్యాల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి అంశాన్ని పక్కాగా నమోదు చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు సోమవారం ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని పారదర్శకంగా పక్కాగా నమోదు చేయాలని సూచించారు

ఈ ప్రక్రియకు సంబంధించి సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నందున అడిగిన వెంటనే వివరాలు అందించేందుకు అవసరమైన రికార్డులు ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను భౌతికంగా

ఆన్‌లైన్‌లో భద్రపరచాలని సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరినప్పుడు లేదా న్యాయపరమైన అవసరాలు ఏర్పడినప్పుడు వెంటనే అందించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్ ప్రసూనంభ ఈఆర్ఓ లు ఏఈఆర్ఓ లు సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- పలు సమస్యలపై వినతుల స్వీకరణ
- రెవెన్యూ డివిజన్ అధికారి ఎల్ జీవాకర్ రెడ్డి
- ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 2

కోరుట్ల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ డివిజన్ అధికారి ఎల్ జీవాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు సోమవారం కోరుట్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ ఎల్ జీవాకర్ రెడ్డి డివిజన్ పరిధిలో గల వివిధ మండలాల తహసిల్దార్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆర్డీఓ ఎల్ జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్లోని వివిధ మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించుకోవడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతోపాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేదీ 26 10 2026 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 2 ఫిర్యాదులు వినతులు వచ్చాయని అందులో 2 మున్సిపల్ శాఖకు సంబంధించినవేనని వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఇట్టి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల 30 నిముషాల నుండి 1 గంట 30 నిమిషాల వరకు జరుగును ఇట్టి కార్యక్రమములో డివిజన్ స్థాయి అధికారులు డిఎల్పిఓ డివైడిఎంహెచ్వో ఏడిఏ డిఈ ఎలక్ట్రిసిటీ సిడిపిఓ డిఈ ఆర్ అండ్ బి డిఈఈ ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ హౌసింగ్ ఏడీఈ టిజిఎన్పిడిసిఎల్ డిటిడిఓ హెచ్ డబ్ల్యు ఓ ఏఈఈ ఇరిగేషన్ హెచ్ఈఓ ఐసిడిఎస్ పాల్గొనడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిజిఎన్పీడీసీఎల్ ఏడిఈ ఏ భూమేశ్వర్ డిపిఓ పిఆర్ కే ధనలక్ష్మి వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రామగిరి ఖిల్లా ట్రెక్కింగ్ చేసిన వంశీకృష్ణ..
యువతకు సవాల్.. గెలిచిన వారికి వన్‌ప్లస్ ఫోన్ గిఫ్ట్!

- 10 కిలోమీటర్లు కాలినడకన రామగిరి కిలా ఎక్కిన ఎంపీ వంశీ....
  ఏడు గేట్లు, రెండు సరస్సులు దాటి.. నాలుగు గుట్టలు అధిరోహించి రాములవారి, శివాలయాల దర్శనం
- రామగిరి ఖిల్లాకు రోప్‌వే మంజూరు చేయించిన వంశీ పర్యాటక అభివృద్ధికి బాటలు

పెద్దపల్లి, (మంథని) అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

చారిత్రక రామగిరి ఖిల్లాకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గారు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. రామగిరి ఖిల్లా అభివృద్ధి, పర్యాటక రంగం విస్తరణకు కృషి చేస్తున్న ఎంపీ.. సోమవారం రామగిరి ప్రాంతంలో సుమారు 10 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి, ఖిల్లా పూర్తి ప్రాంతాన్ని సందర్శించారు. ఏడు గేట్లు దాటి, రెండు సరస్సులను అధిగమించి, నాలుగు గుట్టలను అధిరోహిస్తూ అత్యంత సాహసోపేతంగా ఖిల్లా పైభాగానికి చేరుకున్న ఎంపీ వంశీకృష్ణ గారు అక్కడి శివాలయం, శ్రీరామచంద్ర స్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగిరి ఖిల్లాలోని చారిత్రక కట్టడాలు, పురాతన ఆలయాలు, ప్రకృతి అందాలను స్వయంగా పరిశీలించారు.

రామగిరి ఖిల్లాకు రోప్‌వే.. పర్యాటక అభివృద్ధికి కొత్త దిశ!

రామగిరి ఖిల్లా పర్యాటక అభివృద్ధికి కీలకమైన రోప్‌వే ఏర్పాటుకు కేంద్ర స్థాయిలో కృషి చేసి నిధుల మంజూరుకు చొరవ తీసుకోవడం ద్వారా ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు ఈ ప్రాంత అభివృద్ధిపై తన నిద్దతను చాటుకున్నారు. రోప్‌వే అందుబాటులోకి వస్తే పర్యాటకులు ఖిల్లాను సందర్శించడం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు సైతం చారిత్రక ఖిల్లాను సులభంగా సందర్శించే అవకాశం కలుగుతుంది. దీంతో మంథని ప్రాంతానికి పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.

ట్రెక్కింగ్ చేసిన వంశీకృష్ణ.. యువతకు సవాల్.. విజేతకు వన్‌ప్లస్ ఫోన్ గిఫ్ట్!

రామగిరి ఖిల్లాలో సుమారు 10 కిలోమీటర్ల మేర సాహసోపేతంగా ట్రెక్కింగ్ చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు యువతకు స్ఫూర్తినిస్తూ ట్రెక్కింగ్ సవాల్ విసిరారు. యువతలో సాహస క్రీడలు, ఫిట్‌నెస్ పట్ల ఆసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ సవాల్‌ను ముందుకు తీసుకువచ్చారు. ఈ సవాల్‌లో విజేతగా నిలిచిన వారికి వన్‌ప్లస్ ఫోన్‌ను బహుమతిగా అందించనున్నట్లు ప్రకటించారు.

ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

సాంబయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి

ముత్తారం అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి):

కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ వైనాల రాజు తండ్రి సాంబయ్య అకాల మరణం పట్ల ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.వైనాల రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కమాన్‌పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల రాజన్న, ముత్తారం సింగిల్ విండో అధ్యక్షుడు యాదగిరి రావు,మండల మైనార్టీ శాఖ అధ్యక్షుడు వాజిద్ పాషా తదితరులు వైనాల రాజు కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు.సాంబయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సాంబయ్య మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ,ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సాంబయ్య మృతికి సంతాపం తెలిపారు.

ప్రభుత్వ భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ సేవలు

ఫిజియోథెరపిస్టు డాక్టర్ ఆకుల అజయ్ కుమార్

దండేపల్లి: అక్టోబర్ 26 (వుదయం విలేఖరి)

దివ్యాంగ పిల్లల శారీరక అభివృద్ధికి ఫిజియోథెరపీ ఎంతో దోహదపడుతుందని ఫిజియోథెరపిస్టు డాక్టర్ ఆకుల అజయ్ కుమార్ అన్నారు.స్థానిక ప్రభుత్వ భవిత కేంద్రంలో సోమవారం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు అందించారు.ప్రభుత్వ భవిత కేంద్రంలో గత సంవత్సరం నుంచి డాక్టర్ ఆకుల అజయ్ కుమార్ ప్రతి సోమవారం,శుక్రవారం దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నారు. దివ్యాంగ పిల్లల శారీరక స్థితిని బట్టి అవసరమైన ఫిజియోథెరపీ చేయడంతో పాటు,వారి శారీరక సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు తగిన సూచనలు అందిస్తున్నారు.ఈ సేవలను దివ్యాంగ విద్యార్థులు ఎటువంటి ఖర్చు లేకుండా వినియోగించుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ,దివ్యాంగ పిల్లలకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ అందించడం ద్వారా కండరాల బలం, శరీర కదలికలు,రోజువారీ పనులు చేసుకునే సామర్థ్యం మెరుగుపడేందుకు సహాయపడుతుందని పేర్కొన్నారు.తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద పిల్లలకు వైద్య నిపుణులు సూచించిన వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయించాలని సూచించారు.ఫిజియోథెరపీ సేవలు కేంద్రంలో పొందడంతో పాటు,ఇంటి వద్ద కూడా పిల్లలకు తగిన వ్యాయామాలు చేయించడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని వివరించారు. ప్రభుత్వ భవిత కేంద్రంలో ప్రతి సోమవారం,శుక్రవారం అందుబాటులో ఉన్న ఉచిత ఫిజియోథెరపీ సేవలను దివ్యాంగ విద్యార్థులు,వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఐఈఆర్టీ సునీల్, కేర్ గివర్ సౌజన్య, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వయో వృద్ధులను విస్మరిస్తే జైలుకే

కోరుట్ల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రులను నిరాధరణకు గురి చేసే కొడుకులు కూతుర్లు కోడళ్ళ చట్టం ప్రకారం జైలు శిక్ష పడే వీలుందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ హెచ్చరించారు కోరుట్ల డివిజన్ లోని కోరుట్ల కథలాపూర్ మేడిపల్లి డివిజన్ల మండలాలకు చెందిన నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదులపై వారి కొడుకులు కూతుర్లు కోడళ్ళను సోమవారం కోరుట్ల సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో హరి అశోక్ కుమార్ అధ్వర్యంలో పి హన్మంత్ రెడ్డి పబ్బా శివానందం లక్ష్మినారాయణ లు కౌన్సిలింగ్ నిర్వహించారు వృద్ధుల చట్టం శిక్షలను వారు తల్లిదండ్రుల నుంచి పొందిన ఆస్తులు తిరిగి వారి పేరిట మార్చే వీలుందని వివరిస్తూ కౌన్సిలింగ్ చేయడంతో వారు స్పందించి తమ తల్లిదండ్రులను పోషణ రక్షణ బాగోగులు మాభాద్యతే నని అఫిడవిట్స్ సమర్పించి వెంట తీసుకెళ్లారు తమకు భోజన సౌకర్యం కల్పించి సమస్యలు పరిష్కరించిన సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కు ఆ వృద్ధ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ కోశాధికారి ఎన్ లక్ష్మినారాయణ గుంటుక సాంబమూర్తి అల్లూరి బాపురెడ్డి వెంకటేశ్వర రావు పీసరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ డిస్పెన్సర్ అందజేత

కోరుట్ల అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

లయన్ పడాల నారాయణ గౌడ్ జన్మదినాన్ని సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఏసుకొనిగుట్ట బస్తీ దవాఖానకు వాటర్ డిస్పెన్సర్‌ను అందజేశారు సమాజ సేవలో భాగంగా దవాఖానకు వచ్చే రోగులకు వారి సహాయకులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు పుట్టిన రోజు వేడుకలను సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని క్లబ్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు లయన్ గుంటుక మహేష్ కార్యదర్శి లయన్ బేజ్జంకి శ్రీనివాస్ రావు లయన్ పడాల నారాయణ గౌడ్ లయన్ పుప్పాల ప్రభాకర్ లయన్ అన్నం అనిల్ లయన్ నల్ల గంగాధర్ లయన్ గంగుల రాజశేఖర్ లయన్ చెన్న శ్రీనివాస్ కుమార్ లయన్ కూడేల రాజేంద్ర ప్రసాద్ తదితరులు బండ రాజవీర్ వి రాజేశ్వర్ రావు బెల్లాల సత్యనారాయణ కుంట తిరుమల రాజగౌడ్ ఉహకోల వినోద్ శ్రీధర్ గణేష్ అజయ్ అబీద్ తిప్పిరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు గిరిప్రదక్షిణలో మెదరిపేట హనుమాన్ చాలీసా భక్తబృందం

దండేపల్లి: అక్టోబర్ 26 (వుదయం విలేకరి)

అశ్వయుజ పౌర్ణమిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన 46వ గిరిప్రదక్షిణలో దండేపల్లి మండలం మెదరిపేట గ్రామానికి చెందిన హనుమాన్ చాలీసా భక్తబృందం సభ్యులు తరలి వెళ్లారు ఈ భక్తబృందం నిర్వాహకులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు స్వామివారి నామస్మరణ చేస్తూ,భజనలు,కీర్తనలు ఆలపిస్తూ భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి నామస్మరణతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.ఈ సందర్భంగా భక్తబృందం సభ్యులు స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

దండేపల్లి: అక్టోబర్ 26 (వుదయం విలేఖరి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్ బియ్యంతో పాటు పలు రకాల అర్హత కోసం ప్రవేశ పెట్టిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను మండలంలోని రెబ్బనపల్లి గ్రామంలో సోమవారం పంపిణీ చేసారు సర్పంచ్ కందుల కళ్యాణి అశోక్,ఉప సర్పంచ్ ఊరటి వినోద్ కుమార్,జిపిఒ లక్ష్మణ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గంగారం,మాజీ సర్పంచ్ కొట్టే సత్తయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టే శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ రాకేశ్,వార్డు సభ్యులు సిరికొండ రాజేశం, తదితరులు పాల్గొన్నారు.



యువతకు నైపుణ్య శిక్షణతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

- ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు
- పెద్దపల్లి నియోజకవర్గంలో విద్యారంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.70 కోట్లు ఖర్చు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.27 లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదుల రెనోవేషన్ పనులను, రూ.25 లక్షలతో ఏర్పాటు చేసిన టాస్క్ (TASK) ప్రాంతీయ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

పెద్దపల్లి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి)

జిల్లాలోని యువతకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించి, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు అన్నారు. సోమవారం పెద్దపల్లిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.27 లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదుల రెనోవేషన్ పనులను, రూ.25 లక్షలతో ఏర్పాటు చేసిన టాస్క్ (TASK) ప్రాంతీయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు మాట్లాడుతూ, జిల్లాలోని యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పెద్దపల్లిలో టాస్క్ ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన అనేక మంది యువత ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. టాస్క్ కేంద్రం ద్వారా ఇప్పటివరకు కల్పించిన ఉద్యోగ అవకాశాలు, సాధించిన పురోగతికి సంబంధించిన వివరాలతో వారం రోజుల్లో శ్వేతపత్రం విడుదల చేస్తామని వెల్లడించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో విద్యారంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ.70 కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. పాఠశాలల పునరుద్ధరణ, అదనపు తరగతి గదుల నిర్మాణం తదితర పనులు చేపడుతున్నామని, పెద్దపల్లి మండలంలోనే సుమారు రూ.14 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. మూడేళ్లలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయమైన మార్పులు వచ్చాయని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇటీవల పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి నాలుగు అవార్డులు లభించాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ అద్దె ద్వారా వచ్చే ఆదాయం నేరుగా కళాశాలకు చేరేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, విద్యారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాలు, పరీక్షా ఫలితాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు మహిళలు ఇంటి నుంచే పని చేసుకుంటూ ఆదాయం సంపాదించేలా అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు కూడా జిల్లాలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంచేందుకు టాస్క్ కేంద్రం దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్యబ్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.కల్పన, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, అధ్యాపకులు తదితరులు, పాల్గొన్నారు.

కొమురం భీం ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

- మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 26:

ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గోండు వీరుడు కొమురం భీం ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి అన్నారు. కొమురం భీం వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, అనంతరం జిల్లా కేంద్రంలోని కొమురం భీం చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం కొమురం భీం సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆదివాసీల అభివృద్ధి, వారి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొమురం భీం ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీబీ చైర్మన్ ముడుపు దామోదర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజర్ పాషా, జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్‌చార్జి గౌలి సంజీవ్‌కుమార్, రాష్ట్ర ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు దుర్గం శేఖర్, కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు పరమేశ్వర్, ఎస్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేద్మకి ఆనంద్‌రావు, జిల్లా కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేశ్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండి దేవిదాస్ చారి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కొమురం భీంకు ఘనంగా నివాళులర్పించారు.

అంధత్వ నిర్మూలనే ధ్యేయం

డా. కొత్తపల్లి శ్రీనివాస్

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

మానవత్వానికి నిలువుటద్దంలా శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మి–చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఉచిత కంటి వైద్య సేవల ప్రయాణం నిరంతరాయంగా సాగుతోంది. ప్రతి మంగళవారం కాగజ్‌నగర్‌లోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా గత వారం క్యాటరాక్ట్ (కంటి శుక్లాలు) సమస్యతో బాధపడుతున్న 11 మందికి సొసైటీ వ్యవస్థాపకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ – డా. కొత్తపల్లి అనిత దంపతులు తమ సొంత ఖర్చులతో సురక్షిత రవాణా సదుపాయం ఉచిత భోజన వసతి కల్పిస్తూ ఆపరేషన్ల నిమిత్తం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు ఈ సందర్భంగా డా. కొత్తపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వేలాది మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని ఈ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ల ద్వారా తిరిగి చూపు పొందిన ప్రతి ఒక్కరూ కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న తమ చుట్టుపక్కల వారికి సమాచారం అందించి ఈ వైద్య శిబిరాలకు ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ పోతురాజు లక్ష్మణ్,ఐ క్యాంప్ ఇంచార్జ్ గోపి మరియు కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్వీయుజ పౌర్ణమి జాతర సామూహిక సత్యనారాయణ వ్రతాలు

దండేపల్లి: అక్టోబర్ 26 (వుదయం విలేఖరి)

ఆశ్వీయుజ పౌర్ణమి పురస్కరించుకొని దండేపల్లి మండలం గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణస్వామి దేవాలయంలో సోమవారం పౌర్ణమి జాతర వైభవంగా జరిగింది.ఉదయం నుంచే వేలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి సత్యదేవుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలతో పాటు మొక్కులు చెల్లించుక

వాట్సాప్ లింకులతో రూ.4.20 లక్షలు స్వాహా!

- అమ్మాయిల వలపు సేవల పేరుతో దేశవ్యాప్తంగా మోసాలు
- గుజరాత్‌లో నిందితుడి అరెస్ట్..

ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 26 :

వాట్సాప్ ద్వారా నకిలీ లింకులు పంపిస్తూ బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డుల నుంచి డబ్బులు కాజేస్తున్న అంతరాష్ట్ర సైబర్ నేరగాడిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. అమ్మాయిల వలపు సేవల పేరుతో దేశ వ్యాప్తంగా మోసాలకు పాల్పడుతున్న రాజస్థాన్‌కు చెందిన దినేష్ పటేల్ (23)ను సాంకేతిక ఆధారాలతో గుజరాత్‌లో అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడిపై దేశవ్యాప్తంగా 220 ఫిర్యాదులు, తెలంగాణలో 20 ఫిర్యాదులు నమోదైనట్లు పేర్కొన్నారు. సోమవారం పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. బేల పోలీస్ స్టేషన్ పరిధిలోని సాంగిడి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి వాట్సాప్ ద్వారా నకిలీ లింక్ పంపించి, అతడి బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డుల నుంచి 16 లావాదేవీల ద్వారా రూ.4,20,210 కాజేసినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారన్నారు. బాధితుడు కోల్పోయిన నగదులో రూ.2 లక్షలను కోర్టు ద్వారా తిరిగి అందించినట్లు వెల్లడించారు. నిందితుడు ఇతరుల గుర్తింపు పత్రాలతో సిమ్ కార్డులు సేకరించి, ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ఎస్కార్ట్ సర్వీసుల లింకులను ప్రచారం చేసేవాడని ఎస్పీ తెలిపారు. వాటిని నమ్మి సంప్రదించిన వారితో వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా మాట్లాడి డబ్బులు వసూలు చేసేవాడని, క్రెడిట్ కార్డుల ద్వారా వచ్చిన మొత్తంతో ఆన్‌లైన్ గిఫ్ట్ కార్డులు కొనుగోలు చేసి వస్తువులు పొందేవాడని వివరించారు.

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ, వసతిగృహం, నార్సింగి పోలీస్ స్టేషన్ల పరిధుల్లోనూ ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు తెలిపారు. నిందితుడి నుంచి మూడు మొబైల్ ఫోన్లు, ఒక మినీ ఐప్యాడ్, ఒక హెచ్‌పీ ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ లింకులను ఓపెన్ చేయవద్దని ఎస్పీ సూచించారు. బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డుల వివరాలు, ఓటీపీలను ఇతరులకు వెల్లడించవద్దన్నారు. సైబర్ ఆర్థిక మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ జి. శ్రావణ్ కుమార్, బేల ఎస్ఐ మధుకృష్ణ, సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ గోపికృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, ధర్మం, మానవతా సూత్రాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి జీవితం, ఆయన బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజంలో నైతిక విలువలు, సమానత్వం, మానవతా భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. మహనీయుల జీవిత చరిత్రలు, వారి బోధనలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, (జెడ్పీ సీఈఓ) చందర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, సహాయ బీసీ అభివృద్ధి అధికారి మామిండ్ల చక్రధర్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నీల నాగరాజు, ఎంబీసీ నాయకులు శ్రీనివాస్, జనార్ధన్, సునవాత్ గణేశ్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొమరం భీం పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలి

సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 26 :

తెలంగాణ ఆదివాసీ ముద్దుబిడ్డ, నిజాం సర్కార్ అరాచకాలకు ఎదురుతిరిగిన కొమరం భీంను నేడు స్మరించుకోవడంతో పాటు, ఆయన చూపిన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు మనమందరం కృషి చేయాలని సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి అన్నారు. కొమరం భీం వర్ధంతి సందర్భంగా నూతన బస్టాండ్ సమీపంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్వర్యంలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి తొలుత కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పూసం ఆనంద్ రావు, యాదవ్ రావు, సనాతన హిందూ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షుడు కందుల రవీందర్, ప్రధాన కార్యదర్శి రేణికుంట రవీందర్, సమనపల్లి నర్సింలు, ఊరాడే సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ గా డాక్టర్ సునీత రావుజీ

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ గా డాక్టర్ సునీత రావుజీని ఎన్నుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. హైదరాబాదులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంఘం సమావేశంలో కాగజ్నగర్ పట్టణంలోని ఆదిత్య ఆస్పటల్ వైద్యురాలు డాక్టర్ సునీత రావుజిని రాష్ట్ర కమిటీ మెంబర్ గా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంఘం యొక్క అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని డాక్టర్ సునీత రావుజి తెలిపారు.

ఆహారమే ఔషధం.. ఆరోగ్యమే మహాభాగ్యం..

ఏడాది పూర్తి చేసుకున్న ఆరోగ్యగ్రామం

మందుల కంటే ముందుగా ఆహారంపై శ్రద్ధ పెట్టాలి.. లక్ష్మణ్ ఆరోగ్యగ్రామం సందేశం ఇదే!

హైదరాబాద్, అక్టోబర్ 25, 2026 :

మారుతున్న జీవనశైలి.. పెరుగుతున్న ఆహార కల్తీ.. శారీరక శ్రమకు దూరమవుతున్న నేటి తరం.. ఈ పరిస్థితుల్లో ఆరోగ్యకరమైన జీవన విధానం ప్రాధాన్యతను చాటుతూ ముందుకు సాగుతున్న 'లక్ష్మణ్ ఆరోగ్యగ్రామం' విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఆహారపు అలవాట్ల నుంచి ప్రకృతి వ్యవసాయం వరకు.. సంపూర్ణ ఆరోగ్యం నుంచి మానసిక శ్రేయస్సు వరకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఏర్పాటైన ఈ ఆరోగ్యగ్రామం ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, అరుణోదయ విమలక్క, సుమన్ టీవీ వ్యవస్థాపకుడు సుమన్ దూది ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సినీ రంగం నుంచి నటుడు సప్తగిరి, కిరాక్ ఆర్పీ, ఫైట్ మాస్టర్స్ రామ్–లక్ష్మణ్, వందేమాతరం శ్రీనివాస్ తదితరులు పాల్గొని లక్ష్మణ్ ఆరోగ్యగ్రామం చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు.

ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఆహార కల్తీ తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు ఆహార భద్రతా ప్రమాణాలను పాటించకుండా ప్రజలకు ఆహారం అందించడం హానికరమని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తదుపరి తరాలకు అందించే సంపదలో స్వచ్ఛమైన నీరు, నాణ్యమైన ఆహారం అత్యంత ముఖ్యమైనవని ఆయన పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం, పోషకాహారానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేసే ఆరోగ్య కేంద్రాలు సమాజానికి మేలు చేస్తాయని తెలిపారు. ముఖ్యంగా జెన్‌జీ యువత ఆహారపు అలవాట్లు, కాలుష్య నియంత్రణ, మంచినీటి వినియోగం వంటి అంశాలపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్యం అంటే కేవలం అనారోగ్యం లేకపోవడం మాత్రమే కాదు.. శారీరక, మానసిక శ్రేయస్సును కాపాడుకోవడం కూడా. ఈ దిశగా సమతుల్య ఆహారం, ఆరోగ్య సంరక్షణ, వ్యాధుల నివారణ, జీవనశైలిలో అవసరమైన మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని లక్ష్మణ్ ఆరోగ్యగ్రామం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈ ప్రయాణంలో భాగమైన వారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఆరోగ్య అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

సినీ రంగానికీ ఆరోగ్యగ్రామం ఆహ్వానం

లక్ష్మణ్ ఆరోగ్యగ్రామాన్ని మరింత మందికి చేరువ చేయడంలో భాగంగా సినీ రంగానికి చెందిన చిన్న నిర్మాతలు, దర్శకులు కూడా ఇక్కడ తమ సినిమా కార్యక్రమాలను నిర్వహించుకునేలా ప్రోత్సహించాలని లక్ష్మణ్ పూడి తెలిపారు. ఇందుకోసం అవసరమైన సదుపాయాలను ఉచితంగా అందించడంతో పాటు, ఇక్కడి ఆహారాన్ని కూడా అందిస్తామని చెప్పారు. సినిమా కార్యక్రమాల కోసం ఇక్కడికి వచ్చే వారికి ఆరోగ్యకరమైన ఆహారం, సహజ జీవన విధానంలోని ప్రత్యేకతలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విధంగా వినోద రంగం ద్వారా కూడా ఆరోగ్యంపై అవగాహనను విస్తృతం చేయవచ్చని నిర్వాహకులు భావిస్తున్నారు.

ధర్మం.. సత్యం.. మానవతకు రామాయణం మార్గదర్శకం

మహర్షి వాల్మీకి జయంతిలో చైర్‌పర్సన్ బండారి అనూష

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 26 :

ఆదికవి మహర్షి శ్రీ వాల్మీకి జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం కేవలం ఇతిహాసం మాత్రమే కాదని, ప్రతి మనిషి జీవితానికి దిశానిర్దేశం చేసే గొప్ప మార్గదర్శకమని పేర్కొన్నారు. రామాయణం ధర్మబద్ధంగా జీవించడం, సత్యాన్ని ఆచరించడం, పెద్దలను గౌరవించడం, సమాజం పట్ల బాధ్యతతో మెలగడం వంటి నైతిక విలువలను బోధిస్తుందని అనూష సతీష్ అన్నారు. భాషలు వేరైనా, ప్రాంతాలు వేరైనా ధర్మం, సత్యం, మానవత్వం వంటి విలువలు అందరికీ ఒకటేనని పేర్కొన్నారు. వివిధ భాషల్లో రామాయణం అందుబాటులో ఉండటం భారతీయ సంస్కృతి గొప్పతనానికి, మహర్షి వాల్మీకి సాహిత్య వైభవానికి నిదర్శనమని తెలిపారు. మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, మనిషి తన ఆలోచనలు, ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తుందని పేర్కొన్నారు. వాల్మీకి చూపిన జ్ఞానమార్గం, ధర్మ మార్గాన్ని అనుసరిస్తూ సమాజంలో ఐక్యత, సమానత్వం, సోదర భావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.

కొమరం భీమ్‌కు దుర్గం శేఖర్ ఘన నివాళి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 26 :

కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, అనంతరం కొమరం భీమ్ చౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గం శేఖర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్'లో కొమరం భీమ్ గురించి ప్రస్తావించడం సంతోషకరమన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

ప్రజావాణిలో 106 వినతుల స్వీకరణ

మహబూబ్‌నగర్, వుదయం ప్రతినిధి

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూధన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజావాణి దరఖాస్తులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, వాటిలోని అంశాలను పూర్తిగా అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు.

ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వే–రికార్డులు, గృహ నిర్మాణం, రవాణా, పోలీసు, గిరిజన అభివృద్ధి, విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్యం, గనులు, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 106 వినతులను అధికారులు స్వీకరించారు.

బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలి

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, అన్ని శాఖల్లో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను ర వెంటనే సమర్పించాలని ఆదేశించారు

అలాగే కారుణ్య నియామకాల కు సంబంధించి ప్రతి శాఖలో మంజూరైన పోస్టులు, ఖాళీగా ఉన్న పోస్టులు, వాటికి సంబంధించిన రోస్టర్ వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లోని సిబ్బంది వివరాలు, ఖాళీల స్థితిగతులు, రోస్టర్ పాయింట్లను సరిచూసుకుని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నివేదికలు పంపాలని స్పష్టం చేశారు. రోస్టర్ నిర్వహణలో గతంలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జెడ్ . పి.సి.ఈ.ఓ, ఇన్‌చార్జి డి.పి.ఓ వెంకట్‌రెడ్డి, డి . ఆర్.డి.ఓ నర్సింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 26అక్టోబర్ 2026

ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావులు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సింగూరు జలాశయం నుంచి రోజు విడిచి రోజు బల్క్ నీటి సరఫరా

- నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి
- మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ ఎస్.స్వప్న

కామారెడ్డి, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):-

ఎల్‌నినో ప్రభావంతో సింగూరు జలాశయంలో నీటిమట్టం తగ్గుతున్న నేపథ్యంలో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బల్క్ నీటి సరఫరాను రోజు విడిచి రోజు అందించాలని నిర్ణయించినట్లు బాన్సువాడ మిషన్ భగీరథ గ్రిడ్ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్. స్వప్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాలకు, 29న బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాలకు బల్క్ నీటిని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, నీటి వృథాను అరికట్టాలని సూచించారు. అలాగే, అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ నీటి వనరులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కోరారు. నీటి కొరతను అధిగమించేందుకు ప్రజలందరూ సహకరించాలని ఈఈ ఎస్. స్వప్న విజ్ఞప్తి చేశారు.

ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి వచ్చే బడ్జెట్‌లో అధిక నిధులు

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

వచ్చే ఏడాది కొమురం భీమ్ వర్ధంతి నాటికి ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులు ప్రస్తావించిన గిరిజన సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్కతో కలిసి కృషి చేస్తామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్‌లో నిర్వహించిన కొమురం భీమ్ 86వ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఆసిఫాబాద్, సిర్పూర్(టి), ఖానాపూర్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, వెడ్మ బొజ్జు పటేల్, హరీష్ బాబు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులు హాజరయ్యారు. జోడేఘాట్‌లోని కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన వర్ధంతి సభలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యేలు సూచించిన విధంగా వచ్చే బడ్జెట్‌లో ఏజెన్సీ ప్రాంతానికి అధిక నిధులు కేటాయించి ఆదివాసీల సమస్యల పరిష్కారానికి, తాగునీటి సదుపాయాలు, రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీశాఖ అధికారుల వల్ల ఏర్పడుతుంది ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి జీవో నెంబర్ 49 ని రద్దు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు వచ్చేయదాది కొమరం భీమ్ వర్ధంతి నాటికి జోడేఘాట్ మరింత అభివృద్ధి చేసేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ కె హరిత ఐటిడిఏ పిఓ మందమకరందను కోరారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను మరవకుండా వారి ఆశయాల సాధనకు రాజకీయాల అతీతంగా సమష్టిగా కృషి చేయాలన్నారు కొమురం భీం బిర్సా ముండా పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా అధిక నిధులు మంజూరు చేస్తామన్నారు.

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి మంజూరైన 80 కోట్లను ఇతర ప్రాంతాలకు మళ్లించి కేవలం 9 కోట్లు మాత్రమే ఇచ్చారని ఎమ్మెల్యే కోవలక్ష్మి ఎంపీ గోడం నగేష్ ప్రస్తావించారు. గతంలో నక్సలైట్ల ప్రభావం ఉన్న సమయంలో అటవీశాఖ అధికారులు అడవుల్లో తిరగ లేదని ప్రస్తుతం ఆదివాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే కోవా లక్ష్మి విమర్శించారు.

ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, వెడమ బొజ్జు పటేల్, పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ గిరిజన ప్రజల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని గిరిజనుల ఇబ్బందులకు గురిచేస్తూ అభివృద్ధి పనులను అడ్డుకుంటు సమస్యలు సృష్టిస్తున్న అటవీశాఖ అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. జీవో నెంబర్ 49న రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్న గిరిజనుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆదివాసి గ్రామాలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందడం లేదని పేర్కొన్నారు. రహదారులు తాగునీటి సౌకర్యం అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం గిరిజనులకు భూమి పట్టాలు పంపిణీ చేశారు. తెలియని తిర్యాని మండలంలో నిర్వహించే రాము వర్ధంతి పోస్టర్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె. విట్టల్, ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత, ఐటిడిఏ పిఓ మందమకరంధం, జిల్లా ఎస్పీ నికిత పంత్, జిల్లాస్థాయి అధికారులు, ఉద్యోగులు ప్రజాప్రతినిధులు, కొమురం భీం వారసులు జిల్లా గిరిజనులు ప్రజలు పాల్గొన్నారు.

అవినీతికి అడ్డుకట్ట వేయాలి.. అక్రమాలకు చరమగీతం పాడాలి!

లంచాలకు చోటిస్తే ప్రజా విశ్వాసానికి గండి నిజాయితీ, పారదర్శకతే ప్రభుత్వ పాలనకు పునాది అయిజ మండల కార్యాలయంలో సమగ్రతా ప్రతిజ్ఞ

అయిజ, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి తావులేకుండా.. లంచాల సంస్కృతికి అడ్డుకట్ట వేస్తూ.. ప్రజలకు జవాబుదారీ పాలన అందించాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని అయిజ మండల అధికారులు స్పష్టం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అక్రమాలకు చోటివ్వకుండా నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సోమవారం అయిజ మండల కార్యాలయంలో నిర్వహించిన సమగ్రతా ప్రతిజ్ఞ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో జి. కృష్ణయ్యతో పాటు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవినీతికి దూరంగా ఉంటూ, లంచాలకు తావులేకుండా విధులు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అందించడమే అధికారుల ప్రధాన బాధ్యతగా ఉండాలని పేర్కొన్నారు.

ప్రజా విశ్వాసమే అసలైన కొలమానం

ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే ప్రతి ఉద్యోగి తన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని అధికారులు సూచించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా, నైతిక విలువలు, జవాబుదారీతనానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవినీతి నిర్మూలన కేవలం ప్రతిజ్ఞలకే పరిమితం కాకుండా, రోజువారీ విధి నిర్వహణలోనూ ఆచరణలో కనిపించాలని పేర్కొన్నారు. పారదర్శక పాలన, ప్రజలకు నిష్పక్షపాత సేవలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ

పోలీసు ఫ్లాగ్ డే.. పోలీసులకు వ్యాసరచన పోటీలు

ఉత్తమ వ్యాసాలకు రివార్డులు: ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి కరస్పాండెంట్, అక్టోబర్ 26:వుదయం.

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా సంగారెడ్డిలో పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సోమవారం శాంతినగర్‌లోని సెయింట్ ఆంథోనీ హైస్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీలకు 34 మంది హాజరైనట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ తెలిపారు. పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాలను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, పోలీసుల విధి నిర్వహణలో సామాజిక మాధ్యమాల పాత్ర వంటి అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం

పోలీసు అధికారులకు 'పౌరుల మన్ననలు పొందేందుకు పోలీసులు చేయాల్సిన కృషి, కింది స్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం' అనే అంశంపై పోటీ నిర్వహించారు. పోలీసు సిబ్బందికి 'ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు'తోపాటు

'పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర, దాని వ్యసనాన్ని అధిగమించి వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాలకు సద్వినియోగం చేసుకోవడం' అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడు వ్యాసాలను ఎంపిక చేసి, విజేతలకు రివార్డులు అందజేయనున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

విద్యార్థులకూ ఆన్‌లైన్ పోటీలు

విద్యార్థినీ విద్యార్థులకు సైతం ఆన్‌లైన్‌లో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర,

తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో వ్యక్తిగత బాధ్యత, సైబర్ నేరాల నివారణలో పోలీసులు–పౌరుల పాత్ర, మాదకద్రవ్యాలకు విద్యార్థులు ఎలా దూరంగా ఉండాలనే అంశాలపై వ్యాసాలు స్వీకరించారు. విద్యార్థులు రాసిన వ్యాసాలను పరిశీలించి ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి విజేతలకు రివార్డులు అందజేయనున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.

గురునానక్ మందిర్ కమాన్ ల నిర్మాణానికి భూమిపూజ చేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి పట్టణం లోని గురునానక్ మందిర్‌ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి కరస్పాండెంట్ వుదయం

గత గురునానక్ జయంతి సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి పట్టణంలోని బ్రాహ్మణవాడలో రెండు కమాన్ల నిర్మాణానికి జగ్గారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. గురునానక్ మందిర్‌కు వెళ్లే ప్రవేశ మార్గంలో ఒకటి, మందిర్‌కు సమీపంలోని భవాని మందిర్ రోడ్డులో మరొక కమాన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అంతకుముందు గురునానక్ మందిర్‌ను సందర్శించిన జగ్గారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర్ ప్రతినిధులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరలో పరిష్కరిస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. మందిర్ ప్రాంగణంలో రావిచెట్టు కింద ఉన్న నాగదేవత ఆలయాన్ని అభివృద్ధి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్‌కు జగ్గారెడ్డి సూచించారు. ప్రస్తుతం ఉన్న విగ్రహాలను యథాస్థానంలోనే ఉంచి అభివృద్ధి పనులు చేపట్టాలని శ్రీకారం చుట్టారు. అంతకుముందు గురునానక్ మందిర్‌ను సందర్శించిన జగ్గారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర్ ప్రతినిధులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరలో పరిష్కరిస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. మందిర్ ప్రాంగణంలో రావిచెట్టు కింద ఉన్న నాగదేవత ఆలయాన్ని అభివృద్ధి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్,మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి, సుదీప్, నరేన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి

- ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి
- రైతు రుణాలు రీ షెడ్యూల్ చేయాలి
- టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గవినోల శ్రీనివాస్

నారాయణపేట అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు సమీపంలో సోమవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘంబండ ప్రాజెక్టు ఉన్న మక్తల్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించినప్పుడు, నారాయణపేట నియోజకవర్గాన్ని ఎందుకు కరువు ప్రాంతంగా ప్రకటించడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లు గడుస్తున్నా ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి జిల్లా సమస్యలపై స్పందించడం లేదని విమర్శించారు. కరువు పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు రూ.25 వేల చొప్పున రైతులకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. పంటల చివరి దశలోనైనా బోర్ల ద్వారా పంటలను కాపాడుకునేందుకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. రైతులు తీసుకున్న రుణాలను రీషెడ్యూల్ చేయడంతోపాటు ప్రత్యేకంగా కరువు రైతుబంధు ప్రకటించి ఆదుకోవాలని అన్నారు. పంటలు లేక ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రేషన్ దుకాణాల ద్వారా కారం పొడి, పప్పు, ఉప్పు, చింతపండు వంటి నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరారు. రానున్న ఎనిమిది నెలలపాటు రైతులకు, ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి సమస్యలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని గవినోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తే పది లక్షల ఎకరాలకు నీళ్లు పస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఆశించిన ప్రయోజనం దక్కలేదని విమర్శించారు. పాలమూరు ప్రాంతం నుంచి ఎంపీగా గెలిచిన తర్వాత కూడా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని, పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. కేసీఆర్ తమను మోసం చేశారనే భావనతో కవితక్క ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన ఏర్పడిందని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం, సామాజిక న్యాయం అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు కార్పొరేట్ పాఠశాలల్లోనూ ఉచిత విద్య అందించే బాధ్యత తీసుకుంటామని, యువతకు ఉపాధి కల్పించడంతోపాటు చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. మహాధర్నా అనంతరం నాయకులు, కార్యకర్తలు జిల్లా కలెక్టరేట్‌కు ర్యాలీగా బయలుదేరి వెళ్లి కలెక్టర్ కార్యాలయ ఏఓ అనిల్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తప్పకుండా తీసుకెళ్తానని ఏఓ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మక్తల్ ఇంచార్జి సి హెచ్ వెంకటన్న కొడంగల్ ఇంచార్జి రాజా ప్రభాకర్, దామర్ గిద్ద అధ్యక్షులు నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మహిళా అధ్యక్షులు సంధ్యారాణి కొత్తపల్లి అధ్యక్షులు శివశంకర్, జిల్లా యువత అధ్యక్షులు మనోజ్ గౌడ్. నారాయణ రెడ్డి, తనిష్క వివిధ మండల నాయకులు పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

జూలేకల్‌లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

శాంతినగర్ అక్టోబర్ 26 , వుదయం ప్రతినిధి

వడ్డేపల్లి మండలం జూలేకల్ గ్రామంలో సోమవారం ఛత్రపతి శివాజీ సర్కిల్ సమీపంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణ మహాకావ్యాన్ని అందించిన ఆదికవి మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సత్యం, ధర్మం, నీతి, నైతికత వంటి విలువలకు ఆయన జీవితం మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు సమాజంలో సన్మార్గం, నైతిక విలువలు, సత్ప్రవర్తన పట్ల అవగాహన పెంపొందించేందుకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు.

వాల్మీకి ఆశయాలు ఆదర్శాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

డి సి ఆర్ బి డీఎస్పీ ఏ మహేష్

నారాయణపేట టౌన్ అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి)

మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో డీసీఆర్‌బీ డీఎస్పీ ఏ. మహేష్ మహర్షి వాల్మీకి చిత్రపటానికి సోమవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి సంస్కృతంలో ఆదికావ్యమైన రామాయణాన్ని రచించి ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, మానవతా విలువలను చాటిచెప్పారని పేర్కొన్నారు. శ్రీరాముడి జీవిత విశేషాల ద్వారా సమాజానికి నైతిక విలువలు, ఆదర్శవంతమైన జీవన విధానం, కర్తవ్యనిష్ఠ వంటి గొప్ప సందేశాలను అందించారని తెలిపారు. మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన బోధించిన విలువలను ఆచరణలో పెట్టి సమానత్వం, సోదరభావం, సామాజిక సామరస్యంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహనీయుల జయంతులను జరుపుకోవడం ద్వారా వారి ఆశయాలను భావితరాలకు అందించడంతో పాటు వారి సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్ముడు రిజర్వ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి ఆశయాలు సమాజానికి దిక్సూచి!

- మల్దకల్ మండలంలో ఘనంగా జయంతి వేడుకలు
- ఆరు గ్రామాల్లో విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల, అక్టోబర్ 26 (వుదయం బ్యూరో)

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండలంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. దాసరపల్లి, బిజ్వారం, ఉలిగేపల్లి, మల్దకల్, శేషంపల్లి, తాటికుంట గ్రామాల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని మహర్షి విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం ధర్మం, నీతి, మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. సీతారాముల ఆదర్శ జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహర్షి ఆశయాలను భావితరాలకు అందిస్తూ ఆయన బోధనలను ఆచరించాలని సూచించారు. రైతులు, ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు, గ్రామ సర్పంచులు ఎమ్మెల్యేను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. పలువురు నాయకుల హాజరు ఈకార్యక్రమాల్లో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, సత్య రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ మురళి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రహ్లాద రావు, సర్పంచులు వెంకటేష్, చిట్టెమ్మతో పాటు పలువురు నాయకులు, వాల్మీకి సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో జిల్లా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

- మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం
- జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి ప్రభు

సంగారెడ్డి వుదయం :

మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని మంజీరానగర్ ప్రాంతంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీ చంటి ప్రభు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంటి ప్రభు గారు మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి అంటే కేవలం ఒక మహర్షి పేరు మాత్రమే కాదని, ఆయన గొప్ప ఆలోచనకు, పరివర్తనకు, స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి గారిని భారతీయ సాహిత్యంలో ఆదికవిగా గౌరవిస్తామని, ఆయన రచించిన వాల్మీకి రామాయణం భారతీయ సంస్కృతి, ధర్మం, నైతిక విలువలకు గొప్ప మార్గదర్శకమని కొనియాడారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గారు, ఎస్సీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ హెచ్.డి. రవి గారు, సంగారెడ్డి జిల్లా ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ పతంగి సత్యనారాయణ గారు, అందోల్ అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ కలాలి వినోద్ కుమార్ గౌడ్ గారితో పాటు మంజీరానగర్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన నాయకులకు, కార్యకర్తలకు, కాలనీ వాసులకు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి ప్రభు గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

వాల్మీకి మహర్షి ఆశయాలు సమాజానికి ఆదర్శం!

బోయ వాల్మీకుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల, అక్టోబర్ 26 (వుదయం బ్యూరో):

భారతీయ సంస్కృతి, ధర్మం, నైతిక విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గద్వాల కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రామాయణం ధర్మం, న్యాయం, త్యాగం, మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి బోధనలు భావితరాలకు మార్గదర్శకమని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో బోయ వాల్మీకి సామాజిక వర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించి ఉన్నత స్థాయికి చేరుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. విద్యతోనే సామాజిక, ఆర్థిక అభ్యున్నతి సాధ్యమని పేర్కొన్నారు. బోయ అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా కల్పించే జీవనోపాధి అవకాశాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, బోయ వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి మార్గంలో తిరుమలకు రణం శేఖర్ గౌడ్ పాదయాత్ర

- గొడుగుపల్లి నుంచి 610 కిలోమీటర్ల కాలినడక ప్రయాణం ప్రారంభం
- ఏడుకొండల స్వామివారి దర్శనమే లక్ష్యం.. భక్తిశ్రద్ధలతో పయనం

దౌల్తాబాద్ అక్టోబర్ 26(వుదయం):

భక్తికి దూరం అడ్డుకాదని, దృఢ సంకల్పం ఉంటే ఎన్ని కిలోమీటర్ల దూరమైనా అధిగమించవచ్చని చాటుతూ గొడుగుపల్లి గ్రామానికి చెందిన రణం శేఖర్ గౌడ్ తిరుమల తిరుపతికి కాలినడక పయనమయ్యారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారిపై ఉన్న అపారమైన భక్తితో సుమారు 610 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రకు శుక్రవారం శ్రీకారం చుట్టారు.

ఏడుకొండల స్వామి దర్శనమే లక్ష్యం

కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవాలనే సంకల్పంతో రణం శేఖర్ గౌడ్ ఈ పాదయాత్రను ప్రారంభించారు. గొడుగుపల్లి గ్రామం నుంచి తిరుమల క్షేత్రం వరకు కాలినడకన ప్రయాణించి స్వామివారి సన్నిధికి చేరుకోవడమే ఆయన లక్ష్యం. సుదీర్ఘ ప్రయాణంలో ఎదురయ్యే శారీరక శ్రమను అధిగమిస్తూ భక్తి భావంతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో పాదయాత్రలకు విశేష ప్రాధాన్యం ఉంది. ఇష్ట దైవాన్ని దర్శించుకునేందుకు భక్తులు ఎంతో శ్రమను ఓర్చుకుంటూ కాలినడకన పుణ్యక్షేత్రాలకు చేరుకుంటారు. ఈ ప్రయాణం భగవంతుడిపై విశ్వాసంతోపాటు ఓర్పు, క్రమశిక్షణ, పట్టుదలకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో రణం శేఖర్ గౌడ్ చేపట్టిన పాదయాత్ర గ్రామస్థుల దృష్టిని ఆకర్షిస్తోంది. సురక్షితంగా యాత్ర పూర్తిచేయాలని ఆకాంక్ష గొడుగుపల్లి నుంచి తిరుమల వరకు సాగే ఈ సుదీర్ఘ పాదయాత్ర విజయవంతం కావాలని గ్రామస్థులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు. శేఖర్ గౌడ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా తిరుమలకు చేరుకుని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవాలని కోరుకుంటున్నారు. పాదయాత్రలో తగిన విశ్రాంతి తీసుకుంటూ, ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నారు.

ఆత్మపరివర్తనతోనే మహోన్నతి.. వాల్మీకి జీవితం ఆదర్శం!

- చెడు మార్గాన్ని వీడి సన్మార్గంలో సాగితేనే జీవితానికి సార్థకత
- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

గద్వాల, అక్టోబర్ 26 (వుదయం బ్యూరో):

చెడు మార్గాన్ని వీడి సన్మార్గంలో పయనించి, ప్రపంచానికి రామాయణ మహాకావ్యాన్ని అందించిన ఆదికవి మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదా యకమని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. ఆత్మపరి వర్తన, దృఢ సంకల్పంతో మనిషి తన జీవితాన్ని మార్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వాల్మీకి ప్రస్థానం నిరూపిస్తోందని పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఎస్పీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సప్తర్షుల బోధనలతో ఆత్మపరివర్తన చెంది మహర్షిగా ఎదిగిన వాల్మీకి ధర్మం, సత్యం, న్యాయం, నైతిక విలువలను ప్రపంచానికి చాటిచెప్పారని కొనియాడారు. గతం కాదు.. మార్పే భవిష్యత్తుకు బాట గతం ఎలా ఉన్నా ఆలోచనా విధానాన్ని మార్చుకుని మంచి మార్గాన్ని ఎంచుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఎస్పీ తెలిపారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ముఖ్యంగా యువత వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నైతిక విలువలను పాటిస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, ఆర్ఐ నరేష్, ఆర్ఎస్ఐలు, వివిధ విభాగాల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ దూకుడు!

- అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలి: డాక్టర్ సంపత్‌కుమార్
- నవంబర్ 6లోపు దరఖాస్తులు పూర్తి చేయాలి

ఎర్రవల్లి, అక్టోబర్ 26 (వుదయం కరస్పాండెంట్)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన వారందరూ ఓటర్లుగా నమోదు కావాలని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎర్రవల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు హెల్ప్‌డెస్క్‌ను సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులకు అవగాహన కల్పించి, అర్హులందరూ నమోదు చేసుకునేలా చొరవ చూపాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సామ రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కరువుపై విపక్షాల విమర్శలు సరికావు రాష్ట్రంలో కరువు పరిస్థితులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే కారణమంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు సరికావని సంపత్‌కుమార్ ఆరోపించారు. వర్షాభావ పరిస్థితులు ఇతర ప్రాంతాల్లోనూ ఉన్నాయని పేర్కొంటూ రైతులు అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.

అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6లోపు దరఖాస్తులు పూర్తి చేసి, అవసరమైన పత్రాలను సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, మధు నాయుడు, పచ్చర్ల కుమార్, భాస్కర్‌రెడ్డి, మద్దిలేటి, జోగుల రవి తదితర నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా.. మానవత్వంలో ముందడుగు!

- నిమ్స్‌లో ఉషారాణికి కరుణ సూరి భరోసా
- స్వయంగా భోజనం తయారు చేసి అందజేత..

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి

గద్వాల, అక్టోబర్ 26 (వుదయం బ్యూరో)

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెటర్నరీ వైద్యురాలు ఉషారాణిని మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ సూరి పరామర్శిం చారు. బాధితురాలి పరిస్థితిని చూసి చలించిపోయిన ఆమె.. తన ఇంటి నుంచి స్వయంగా భోజనం తయారు చేసి తీసుకొచ్చి ఉషారాణికి తినిపించారు. ధైర్యం చెబుతూ అండగా నిలిచారు. ఇటీవల బొంకూరులో జరిగిన ప్రమాదంలో రాజ్ న్యూస్ రిపోర్టర్ పెద్దింటి నాగేష్ కుమార్తె ఉషారాణి కాలుకు ఫ్రాక్చర్ కావడంతో పాటు ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టడం, తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆమెను పరామర్శించిన కరుణ సూరి.. కుంగిపోవద్దని, భగవంతుడు అండగా ఉంటాడని భరోసా ఇచ్చారు. ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాల్సిన యువతి ప్రమాదం బారిన పడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి అని కరుణ సూరి కోరారు. ప్రమాదానికి బాధ్యులైన వారి నుంచి బాధితురాలి వైద్య ఖర్చులకు చట్టబద్ధంగా ఆర్థిక సహాయం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. బాధితురాలికి స్వయంగా భోజనం అందించి, ధైర్యం చెప్పిన కరుణ సూరి చొరవ పలువురి ప్రశంసలు అందుకుంది.

వాల్మీకి మహర్షి ఆదర్శాలు సమాజానికి ఆదర్శం!

బోయ వాల్మీకుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల, అక్టోబర్ 26 (వుదయం బ్యూరో):

భారతీయ సంస్కృతి, ధర్మం, నైతిక విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్

చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యం

చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అఖిల రాజ్ ఫౌండేషన్ సహాయం

వుదయం, సిద్దిపేట /చేర్యాల ప్రతినిధి

చదువు ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ చదువుకు దూరంగా ఉన్న నిరుపేద విద్యార్థులకు అఖిల రాజ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూకట్ పల్లి ఎస్సై తౌడ సత్యనారాయణ ఆదేశాల మేరకు సోమవారం సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇనుప రవి, జిల్లా ఇన్‌చార్జి కీసరి స్వామి, దుబ్బాక మండల అధ్యక్షుడు పాకనటి సునీల్ కుమార్, సలహాదారుడు వడిచెర్ల వెంకటేశంలు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో అఖిల రాజ్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను చేపడుతోందని నిర్వాహకులు తెలిపారు. నిరుపేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి విద్యాభివృద్ధికి అండగా నిలవడమే ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా..ప్రణీత, కళాశాల స్టాఫ్ సుదర్శన్, మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- **పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి.. నవంబర్ 6 చివరి గడువు**
- **అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల, అక్టోబర్ 26, వుదయం బ్యూరో

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, విచారణలు, హియరింగ్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన పట్టభద్రులు ఫారం–18 ద్వారా దరఖాస్తు చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. దరఖాస్తుల సమర్పణకు నవంబర్ 6 చివరి తేదీ అని తెలిపారు.

సోమవారం హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, ఫారం–6, 7, 8 దరఖాస్తుల పెండింగ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర ఎన్నికల అంశాలపై సమీక్షించారు. జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ నుంచి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఫారం–6, 7, 8 దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో తప్పుగా మ్యాపింగ్ అయిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతలను నిర్ధారించాలన్నారు. అనర్హులుగా గుర్తించిన ఓటర్ల విషయంలో కారణాలను స్పష్టంగా నమోదు చేసి, సంబంధిత ఆధారాలను రికార్డుల్లో భద్రపరచాలని ఆదేశించారు.

పట్టభద్రుల ఓటరు నమోదులో పారదర్శకత పాటించాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాలని సీఈఓ సూచించారు. నవంబర్ 6లోగా అందిన దరఖాస్తులకు సంబంధించి విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. నకిలీ, తప్పుడు, డూప్లికేట్ దరఖాస్తులను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్హత పత్రాల పరిశీలన అనధికార వ్యక్తుల ద్వారా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమోదించిన, తిరస్కరించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత కార్యాలయాల్లో స్పష్టంగా ప్రదర్శించి పారదర్శకత పాటించాలని సూచించారు.

పెండింగ్ లేకుండా పరిష్కారం

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ పెండింగ్ పనులు, విచారణలు, హియరింగ్‌లను వేగంగా పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. అనర్హులుగా గుర్తించిన ఓటర్లకు సంబంధించి స్పీకింగ్ ఆర్డర్లు, ఆధారాలను సేకరించి నెలలోగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ఫారం–6, 7, 8 దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు సంఖ్యను పెంచేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అర్హులైన పట్టభద్రులు గడువులోగా ఫారం–18 సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో అందిన దరఖాస్తులను సైతం త్వరితగతిన పరిశీలించి పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. అధికారిక పత్రాలను అనధికార వ్యక్తులకు అందజేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో శ్రీనివాసరావు, ఏవో మంజుల, అన్ని మండలాల తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి మాన్యం 4 ఎకరాల భూమి కబ్జా.. ఆర్డీవోకు గ్రామస్తుల ఫిర్యాదు

అచ్చంపేట, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) :

అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని ఆంజనేయస్వామి దేవాలయ మాన్యం భూమి అక్రమంగా కబ్జాకు గురైందని, ఆ భూమిని కాపాడి తిరిగి దేవాలయానికి కేటాయించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం అచ్చంపేట ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.

కొత్తపల్లి గ్రామంలో సర్వే నంబర్ 991/అ లో 4–00 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఆ భూమిని గ్రామస్తులందరూ కలిసి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ధూప, దీప, నైవేద్యాల నిర్వహణ కోసం దేవుని మాన్యంగా ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఈ భూమిని మొదట గ్రామానికి చెందిన గొల్ల బాలలింగన్నకుటుంబానికి చెందిన వారు, గ్రామ కుమ్మరి వారు అక్రమంగా ఆక్రమించుకుని తమ పేరున పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. అనంతరం ఆ భూమిని అదే గ్రామానికి చెందిన గంటల శంకర్ తండ్రి బోర్యా (ఎస్టీ లంబాడ) కు అమ్మి వెళ్లిపోయారని తెలిపారు. ప్రస్తుతం ఆ భూమిని తాను కొనుగోలు చేశానని చెబుతూ గంటల శంకర్ గ్రామస్తులను బెదిరింపులకు గురిచేస్తున్నాడని, దేవుని మాన్యం భూమిని ప్రైవేటు వ్యక్తులు అనుభవించడం సరికాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెవెన్యూ అధికారులు సదరు సర్వే నంబర్ భూమిని క్షేత్రస్థాయిలో సర్వే చేయించి, ఆక్రమణలను తొలగించి తిరిగి ఆ భూమిని ఆంజనేయస్వామి మాన్యం భూమిగా రికార్డుల్లో నమోదు చేసి, గుడి ధూప దీప నైవేద్యాలకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఈ వినతిపత్రంపై కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు, గ్రామ పెద్దలు సంతకాలు చేసి ఆర్డీవోకు అందజేశారు.

ఓటు చోరీ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుంది

ఎంపీ డీకే అరుణ

ఉట్కూర్ అక్టోబర్ 26(వుదయం ప్రతినిధి)

ఓటు చోరీ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుందని పాలమూరు ఎంపీడీకే అరుణ అన్నారు. నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల కేంద్రంలో 10 లక్షల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులతో కామన్ వర్క్ షెడ్ ను సోమవారం ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగెత్తి పోయారని, రాష్ట్రం మొత్తం అతలాకుతలమయిందన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతో మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో పెద్ద ఎత్తున జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి అని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదని గుర్తు చేశారు.మక్తల్ లో రోడ్లకు, మంత్రులు అనేక సార్లు శంకుస్థాపనలు చేసి వెళుతున్న రోడ్లు మాత్రం వేయడం లేదని ఆమె అన్నారు.కేంద్రం నిధులు ఉన్న పనులు మాత్రమే రాష్ట్రంలో జరుగుతున్నాయని కాంగ్రెస్ అభివృద్ధి చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.కాంట్రాక్టర్లకు బిల్లు రాక అప్పులపాలు అయ్యి గుండెపోటు తో చనిపోతున్న కాంగ్రెస్ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ మహిళలకు 2500 చేయూత ఇచ్చారా..? తులం బంగారం ఇచ్చారా అని ఆమె ప్రశ్నించారు.

తెలంగాణ లో బీజేపీ సర్కార్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు...

గడిచిన మూడేళ్ల కాంగ్రెస్ పాలనాల్లో రాష్ట్రం అతలాకుతలం కావడమే కాక ప్రజలు విస్మరించుకుంటున్నారని గుర్తు చేశారు. బీజేపీ చెప్పిన హామీలు నిలబెట్టుకొని గ్రామాలలో ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద రోడ్లు వేస్తున్నారని అన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆ రోజులు దగ్గర పడ్డాయని కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెప్పి బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తెలంగాణ ప్రజలు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పగడాకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, భాస్కర్, బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి, బలరాం రెడ్డి,లక్ష్మీ శ్యామ్ సుందర్, కృష్ణ గౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి,రమేష్,మండల అధ్యక్షులు చంద్రశేఖర్ కిరణ్,జయనంద్ రెడ్డి, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

పత్తి చేలకు వెళ్తున్న పిల్లలకు విముక్తి

అచ్చంపేట, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) :

పత్తి చేలకు తరలి వెళ్తున్న బడి బయటి పిల్లలకు అధికారులు విముక్తి కల్పించారు. బల్మూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఇతర ప్రాంతాల నుండి బొలెరో, ఆటో, ట్రాక్టర్ వాహనాల్లో 22 మంది పిల్లలు పత్తి చేలకు వెళ్తుండగా అధికారులు గుర్తించి విముక్తి కల్పించారు. విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, స్వచ్ఛంద సంస్థ కోనేరు ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించారు. లింగాల, క్యాంపు రాయవరం, దారారం, బల్మూర్ ప్రాంతాలకు చెందిన పిల్లలను విముక్తి కల్పించి, వారిని తిరిగి వారి వారి పాఠశాలలకు పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మల్లేష్, పోలీస్ శాఖ పీసీ ప్రసాద్, కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా కోఆర్డినేటర్లు జాకీర్ హుస్సేన్, శ్రీనివాసులు, శివుడు, సర్పంచి భర్త మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనతోనే నేరాలకు అడ్డుకట్ట

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నిహారిక

నాగర్ కర్నూల్,

అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి) :

ప్రతి ఒక్కరూ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండటం వల్లనే సమాజంలో నేరాలను అరికట్టవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నిహారిక అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ – పాన్ ఇండియా స్కూల్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థను అరికట్టడం, చిన్నారులపై లైంగిక వేధింపులను అడ్డుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. విద్యార్థులకు పోక్సో చట్టం, బాల్య వివాహాలు, గుడ్ టచ్–బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు ఫోన్ చేయాలని సూచించారు. విద్యార్థి దశ భవిష్యత్తుకు బంగారు బాట వంటిదని, గొప్ప లక్ష్యంతో చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది శ్రీరామ్ ఆర్య, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీశైలం గౌడ్, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహర్షి ఆశయాల ఆచరణే నిజమైన నివాళి: అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అయిజ, అక్టోబర్ 26 (వుదయం ప్రతినిధి):

ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన రామాయణం యుగయుగాలుగా మానవాళికి ధర్మం, సత్యం, న్యాయం, మానవత్వపు విలువలను బోధిస్తోందని అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ అన్నారు. మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని సోమవారం అయిజ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్ర మంలో సీఎం సురేష్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని వాల్మీకి ఆలయంలో మహర్షి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, వాల్మీకి సంఘం పెద్దలు, యువజన నాయకులు, వాల్మీకి సోదరులు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆశయాలే సమాజానికి దిక్సూచి!

తుమ్మలచెరువు, రాయపురంలో ఘనంగా జయంతి వేడుకలు

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఘన నివాళి

గట్టు అక్టోబర్ 26 (వుదయం బ్యూరో)

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని తుమ్మలచెరువు, రాయపురం గ్రామాల్లో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహర్షి విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి సంఘం నాయకులు, సర్పంచ్‌లు ఎమ్మెల్యేను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన రామాయణ మహాకావ్యం ప్రపంచానికి ధర్మం, న్యాయం, మానవీయ విలువలను చాటిచెప్పిందన్నారు. మహర్షి ఆశయాలు సమాజానికి శాశ్వత మార్గదర్శకాలని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలని, రైతులు, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ మురళి, సర్పంచ్ రాజు, నాయకులు రామకృష్ణారెడ్డి, రాముడు, రాజప్ప గౌడ్, హనుమంతరెడ్డి, సిద్దు తదితర నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రైతుల కరెంట్ కష్టాలు పట్టవా?

- **కామారెడ్డి డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి?**
- **దౌల్తాబాద్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

దౌల్తాబాద్, అక్టోబర్ 26 (వుదయం):

రైతుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భారతీయ కిసాన్ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కోరేళ్ల జశ్వంత్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు.

రుణమాఫీ, రైతు భరోసా హామీలేవీ?

ఈ సందర్భంగా కోరేళ్ల జశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్‌లోని హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. రైతు భరోసా పథకం కింద ఎకరాకు ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు ఆర్థిక సాయం అందించడంతో పాటు, భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రకటించిన సహాయాన్ని అర్హులైన వారందరికీ అందించాలని కోరారు.

రైతు బీమా పరిహారం వెంటనే అందించాలి

జిల్లా వ్యాప్తంగా సుమారు 36 మంది రైతులు మృతి చెందినప్పటికీ, వారి కుటుంబాలకు రైతు బీమా పరిహారం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సంఘం నాయకులు ఆరోపించారు. రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అర్హులైన కుటుంబాలకు పరిహారం వెంటనే అందించాలని కోరారు . వ్యవసాయ పనుల సమయంలో విద్యుత్ సమస్యలు తలెత్తడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జశ్వంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు సకాలంలో నీరందక దిగుబడులపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించి, రైతుల కష్టాలను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు బీజేపి మాజీ మండల అధ్యక్షులు పొతరాజు కిషన్, సర్పంగారి భూపాల్‌రెడ్డి, తిప్పగౌని సత్యనారాయణ గౌడ్, దార సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, తుమ్మల ఘనేష్, కురుమ ఘనేష్, పిట్ల మల్లేశం, ఆది మహేష్, పులుగారి స్వామి గౌడ్, ఆటోమొబైల్ స్వామి, మహేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మెర్గోజు శ్రీనివాస్ చారి, పాండు యాదవ్, వెలుపుల రవీందర్‌తో పాటు పలువురు రైతులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

8 మంది ఉపాధ్యాయులు.. 21 మంది పూర్వ విద్యార్థుల కలయికతో పాత జ్ఞాపకాలకు జీవం

చిన్నంబావి మండలం

26 వుదయం రిపోర్టర్

చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. చదువు నేర్పిన గురువులు ఒక వైపు.. వారిచేతిలో తీర్చిదిద్దుకున్న శిష్యులు మరోవైపు.. కాలం మారినా, వయసు పెరిగినా, విద్యార్థి జీవితంలో గురువుల స్థానం ఎప్పటికీ ప్రత్యేకమేనని చాటిచెప్పేలా బెక్కెం హైస్కూల్‌లో 1997–98 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8 మంది ఉపాధ్యాయులు, 21 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్, అక్టోబర్ 26 (వుదయం బ్యూరో) : మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రామాయణంలోని ఆదర్శాలు, ధర్మబద్ధమైన జీవన విధానం, నైతిక విలువలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. . ఈ కార్యక్రమంలో డీఆర్వో పాండు, బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లా అధికారులు ఉమాపతి, కోటయ్య, సీతారాం, కుల సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలల రక్షణపై పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు

- **"బోలో.. బతావో.. బచావో" నినాదంతో బాలల హక్కుల పరిరక్షణకు పిలుపు**
- **పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన న్యాయమూర్తులు**

గద్వాల అక్టోబర్ 26 వుదయం బ్యూరో

బాలలపై లైంగిక నేరాల నివారణ, వారి హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని రెండు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా చేపట్టిన "సురక్షిత్ బచ్పన్ అభియాన్"లో భాగంగా "బోలో, బతావో, బచావో" (మాట్లాడండి, తెలియజేయండి, రక్షించండి) నినాదంతో విద్యార్థులకు బాలల లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం–2012 (పోక్సో)పై అవగాహన కల్పించారు.

కాకతీయ హైస్కూల్‌లో అవగాహన

గద్వాల్‌లోని కాకతీయ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ దుర్వా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలు వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, సురక్షితమైన, అసురక్షితమైన స్పర్శల మధ్య తేడాను గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీయూ సభ్యుడు సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీమా జేమ్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బుర్దపేట ప్రభుత్వ పాఠశాలలోనూ కార్యక్రమం

గద్వాల్‌లోని బుర్దపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. నిష్మా పాత్రుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు!

- **పెండింగ్ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**
- **ప్రజావాణికి 27 అర్జీలు.. పెండింగ్‌లో 94**

గద్వాల, అక్టోబర్ 26 (వుదయం బ్యూరో):

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. సోమవారం గద్వాల ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ వారం మొత్తం 27 ఫిర్యాదులు అందగా, జిల్లాస్థాయిలో 94 అర్జీలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో అందే ఫిర్యాదుల